జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 02 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 237 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:12 AM , సూర్యాస్తమయం : 05:54 PM. దిన ఆనందాది యోగము : ఆనంద యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 3నుంచి నిరవధికంగా కాలేజీల బంద్

**ఫీజు రియంబర్స్‌మెంట్‌పై యాజమాన్యాల అల్టిమేటం**

**హైదరాబాద్,నవంబర్ 1(ప్రజాజ్యోతి):** ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులపై ప్రభుత్వం ఆదివారం అంటే 2వతేదీలోగా నిర్ణయం తీసుకోకపోతే.. ఈ నెల 3 నుంచి ప్రైవేటు కాలేజీల నిరవధిక బంద్ పాటిస్తామని ఉన్నత

మిగతా1 2లో..

## 3నుంచి మెట్రో వేళల్లో మార్పులు

**హైదరాబాద్,నవంబర్ 1(ప్రజాజ్యోతి):** ఈ నెల 3 నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేసినట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అన్ని టెర్మినల్స్ లో అన్ని రోజుల్లో ప్రయాణ సదుపాయం ఉంటుందని మెట్రో రైలు యాజమాన్యం తెలిపింది. ప్రస్తుతం అమల్లో ఉన్న మెట్రో రైలు వేళలు

మిగతా 2లో..



# అన్నదాతల అరిగోస

## నేలవాలిన వరి పంట

- వందల ఎకరాల్లో పంట నష్టం
- ఉమ్మడి వరంగల్ జిల్లా అస్తవ్యస్తం
- కరీంనగర్ జిల్లా అతలాకుతలం
- పలు మండల్లాలో భారీ నష్టం
- 30,565 ఎకరాల్లో వరి నేలపాలు
- 3,512 ఎకరాల్లో దెబ్బతిన్న పత్తి
- చేతికొచ్చిన పంటలు వర్షార్పణం
- పలుచోట్ల మొలకెత్తిన పంటలు
- దయనీయంగా కౌలు రైతు పరిస్థితి
- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

**హైదరాబాద్,నవంబర్1(ప్రజాజ్యోతి):** మొంథా తుపాను ధాటికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వందల ఎకరాల్లో వరి నేలవాలింది. ఇప్పటికీ వరి, పత్తి, మ్నెక్కజొన్న నీళ్లల్లోనే ఉన్నాయి. పెట్టుబడి సైతం వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. తీవ్ర మనోవేదనను మిగిల్చిన మొంథా నుంచి ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా తుపాన్ తీవ్ర ప్రభావాన్ని

మిగతా 2లో..

**మొంథా తుపాను ధాటికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వందల ఎకరాల్లో వరి నేలవాలింది. ఇప్పటికీ వరి, పత్తి, మ్నెక్కజొన్న నీళ్లల్లోనే ఉన్నాయి. పెట్టుబడి సైతం వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. తీవ్ర మనోవేదనను మిగిల్చిన మొంథా నుంచి ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా తుపాన్ తీవ్ర ప్రభావాన్ని చూపింది. అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురవడంతో పంట పొలాలను వరద ముంచెత్తింది. వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. వరి, పత్తి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వరి చేలల్లో ధాన్యం మొత్తం నేలరాలాయి. పొలాల్లో ఇసుక మేటలు వేసింది. వాగులు, వంకలు పొంగి పొర్లగా చెరువులు, కుంటలు అలుగు పారుతున్నాయి. మొంథా తుపాను రైతుకు తీరని వ్యథను మిగిల్చింది. తుపాను ప్రభావంతో జనగామ జిల్లాలో పత్తి, వరి, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు.**

## వరదల నష్టాన్ని అంచనా వేసి పంపండి

**కలెక్టర్లను ఆదేశించిన సీఎస్**

**హైదరాబాద్, నవంబర్ 1(ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో నేడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 24 జిల్లాలు ఈ మొంథా తుఫాన్ కు ప్రభావితమయ్యాయని

మిగతా 2లో..

# కారు షెడ్డుకు..

## బిల్లా రంగాలు ఆటోఎక్కారు

## బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ విమర్శలు

## బోరబండలో సీఎం కార్నర్ మీటింగ్



**హైదరాబాద్,నవంబర్ 1(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రెండోరోజు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా అభివృద్ధి తదితర అంశాలతో పాటు బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. బోరబండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అజారుద్దీన్ ను మంత్రి చేసి మాట నిలబెట్టుకున్నానని అన్నారు. కారు షెడ్డుకు పోయింది, బిల్లా రంగాలు ఆటోల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. పీజేఆర్ చనిపోతే ఏకగ్రీవానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. ఈ దుష్ట సంస్కృతికి తెర లేపిందే బీఆర్ఎస్ కాదా అని ధ్వజమెత్తారు.

మిగతా 2లో..

## కిషన్ రెడ్డికి క్రికెట్ అంటే తెలుసా

**మంత్రి అజారుద్దీన్ తీవ్ర విమర్శలు**

**హైదరాబాద్,నవంబర్1(ప్రజాజ్యోతి):** కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని మంత్రి అజారుద్దీన్ ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బ్యాట్ పట్టుకోవడం కూడా రాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనను విమర్శించే వాళ్లకి సమాధానం చెప్పి తన స్థాయి తగ్గించుకోలేనని చెప్పుకొచ్చారు. తనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ క్రికెటర్, మంత్రి అజారుద్దీన్ స్పందించారు. శనివారం ఆయన తనను కలిసిన విలేకర్లతో

మిగతా 12లో..

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

**కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సీఎం వినతి**

**హైదరాబాద్,నవంబరు1:** తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా

మిగతా 12లో..

## కాంగ్రెస్ నేతల సోయిలేని వ్యాఖ్యలు

**పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీకి ప్రేమ**

**పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, నవంబర్ 1(ప్రజాజ్యోతి):** పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మిగతా 12లో..

## ఆపరేషన్ సిందూర్ 2.0 కు సిద్ధంగా ఉన్నాం

**పాక్ ప్రేలాపనలపై ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది**

**భోపాల్,నవంబర్1(ప్రజాజ్యోతి):** అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పై నోరు పారేసుకుంటున్న పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ మరోమారు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్ మళ్లీ ఏదైనా మూర్ఖపు చర్యకు దిగితే ఆపరేషన్ సిందూర్ రెండో

మిగతా 12లో..

## శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

- స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట
- ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు
- 9మంది మృతి.. పలువురికి గాయాలు
- క్షతగాత్రలను ఆస్పత్రికి తరలించి చికిత్స
- కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు
- కాశీబుగ్గకు మంత్రి అచ్చన్నాయుడు



**శ్రీకాకుళం,నవంబర్1(ప్రజాజ్యోతి):** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది.

మిగతా 12లో..

# 31 రోజులుగా షట్ డౌన్‌లోనే..!?



## రూ. 62 వేల కోట్ల సంపద ఆవిరి

## అధికార, విపక్షాల మధ్య కుదరని సయోధ్య

## షట్ డౌన్ ప్రభావంపై అంచనాలు విడుదల

**న్యూఢిల్లీ, నవంబర్ 1(ప్రజాజ్యోతి):** అమెరికాలో షట్‌డౌన్ కొనసాగుతోంది. కీలక బిల్లుల విషయంలో అధికార, విపక్షాల మధ్య సయోధ్య కుదరకపోవడంతో 31 రోజులుగా అమెరికా ఆర్థిక వ్యవస్థ షట్ డౌన్‌లోనే ఉంది. నెల రోజులకు పైగా షట్‌డౌన్ కావడంతో అమెరికా ఆర్థిక వ్యవస్థలో 7 బిలియన్ డాలర్లకు పైగా సంపద ఆవిరైంది. ఈ మేరకు కాంగ్రెషనల్ బడ్జెట్ కార్యాలయం అంచనా వేసింది. ఇది మన కరెన్సీలో రూ. 62,149 కోట్లకు పైగా ఉంటుంది. షట్‌డౌన్ ఇలాగే కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై ఏ మేరకు ప్రభావం పడుతుందో కూడా బడ్జెట్ కార్యాలయం అంచనాలు విడుదల చేసింది. ఇప్పటికే షట్‌డౌన్ వల్ల 7 బిలియన్ డాలర్ల మేర సంపద ఆవిరైందని, ఆరు వారాలకు ఇది 11 బిలియన్ డాలర్లు, ఎనిమిది వారాలకు 14 బిలియన్ డాలర్ల మేర ఆర్థిక నష్టం జరుగుతుందని అంచనా వేసింది. ఆర్థిక వ్యవస్థ బలహీనంగా ఉందని, ఈ షట్‌డౌన్ వంటివి ఊహించిన దానికంటే అధిక సమస్యగా పరిణించవచ్చని మూడీస్ అనలిటిక్స్ కు చెందిన మార్క్ జాండీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ షట్‌డౌన్ ప్రభావం చిన్నగా ప్రారంభమైనప్పటికీ, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపించవచ్చని కేపీఎంజీ సంస్థలోని చీఫ్ ఎకనమిస్ట్

మిగతా 12లో..

# సంపాదకీయం

## తుఫాన్ బాధితులను గాలికి వదిలేస్తే ఎలా?

చెరువులు, నాలుల కబ్జాకు గురవుతున్నాయని స్వయంగా ప్రకటిస్తున్న పాలకులు అందుకు తగ్గట్లుగా చర్యలు తీసుకోవడం లేదు. కబ్జాకోరులను ప్రభుత్వాలే రక్షిస్తూ గడుసు మాటలు మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు తలచుకుంటే కబ్జారాయుళ్లను తొలగించడం నిముషంలో పని. హైడ్రా చేస్తున్న పనిని అంతటా చేయించే బాధ్యత ఉందా లేదా అన్నది సిఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలి. వరంగల్ జిల్లాలో వరదనష్టం సందర్భంగా కబ్జాలపై వ్యాఖ్యలు చేసిన సిఎం, అందుకు తగ్గట్లుగా ప్రణ్యాళిక సిద్దం చేసి చిత్తశుద్దిని చాటాలి. ఉత్పాతాలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా సాయం ప్రకటించడం, అందరినీ ఆదుకున్నామని చెప్పడంతో సరిపెట్టేస్తున్నారు. ఇల్లు మునిగిని వారికి 15 వేలు పరిహారంగా తెలంగాణ సిఎం ప్రకటించారు. ఈ డబ్బుతో ఏం వస్తుందో అధికారులు, సిఎం రేవంత్ రెడ్డి చెబితే బాగుండేది. దెబ్బతిన్న ఇళ్లను, రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ ప్రకటించడం లేదు. ఆక్రమణలను తొలగించాలన్న దానికి కూడా ప్రణాళిక లేదు. అలాగే ఎపిలో తుఫాన్‌లో అధికారులు బాగా పనిచేశారని సిఎం చంద్రబాబు సర్టిఫికెట్లు ఇచ్చారు. అధికారులు పనిచేయడం వారి విధి. జీతాలు తీసుకుంటున్నారు. అయినా వెన్నుతట్టి ప్రోత్సహిం చాల్సిందే. ఇదే సమయంలో గ్రామాల వారీగా నష్టపోయిన వారి లెక్కలు తీసుకుని ఆదుకుంటే బాగుం టుంది. ఎందుకంటే తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు సామాన్యుల జీవితాలు చిగురుటాకులా వణికిపోతు న్నాయి. వీరిని ఆదుకోవాలి. ఆదుకునే వరకు మనమంతా సంఘటితంగా ముందుకు సాగాలి. ప్రకృతి విపత్తులు చోటుచేసుకున్నప్పుడు బాధితులను అన్ని విధాల ఆదుకోవడమే అత్యంత ముఖ్యం. తుఫాన్ గండం గడిచింది కనుక గ్రామాల వారీగా తెలుగు రాష్ట్రాల్లో బాధితులను గుర్తించి వారిని ఆదుకోవాలి. పంటలను ఎంతమేరకు నష్టపోయారో లెక్కలు వేయాలి. ఎకరా పంటకు ఎంతపెట్టుబడి పెట్టారో గుర్తించాలి. అన్నదాతల విషయంలో అలసత్వం తగదు. తాజా మొంథా తుఫాన్ కారణంగా వ్యవసాయం ముఖ్యంగా వరి, పత్తి తదితర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. కోస్తాతో పాటు తెలంగాణ జిల్లాల్లో ఎక్కడ చూసినా నీట మునిగిన పైర్లు కనపడుతున్నాయి. గింజ పాలుపోసుకునే దశలో చోటుచేసుకున్న ఈ విపత్తుతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడింది. ఏ గ్రామానికి వెళ్లినా నిండా మునిగిపోయిన తమను ఆదుకోవాలంటూ కన్నీటితో విజ్ఞప్తులు చేస్తున్న అన్నదాతలే కనిపిస్తున్నారు. కొబ్బరి, అరటి తోటలు కూడా బాగా దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం పంటల బీమా పథకం కూడా రాష్ట్రంలో అమలులో లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం తన వాటా కట్టకపోవడంతో ఈ పథకం ఆగిపోయింది. అలాగే మత్స్యకారులు తుపాన్ వల్ల దాదాపు వారం రోజులుగా వేట ఆగిపోయింది. ఉవ్వెత్తున ఎగిసిన అలల కారణంగా తీరంలో కట్టిఉంచిన బోట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల సముద్రపు ఉధృతికి కొట్టుకుపోయినట్లు వార్తలు వస్తున్నాయి. రొయ్యల రైతులు కూడా భారీగా నష్టపోయారు. సహాయ శిబిరాల్లో చేతిలో పెట్టే కొద్దిపాటి మొత్తం బాధితుల కన్నీరు తుడవడానికి ఏమాత్రం చాలదు. బాధితులకు సత్వర సాయం అందించాలి. ఈ మేరకు అవసరమైన ఎన్యూమరేషన్‌ను వెంటనే ప్రారంభించాలి. కేంద్రం నుండి ప్రకృతి విపత్తు సాయం ఇతోధికంగా అందేట్లు చూడాలి. ప్రధాని, ముఖ్యమంత్రితో ఫోన్‌లో మాట్లాడితే చాలదు. నిధులు మంజూరు చేసి ఆదుకోవడంలో కేంద్రం ఉదారంగా ముందుకు రావాలి. పంటనష్టపోయిన రైతులను పెద్ద మనసుతో ఆదుకోవాలి. గతంలో పెనుతుపానులు, వరదలు వచ్చినప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వ స్పందన అంతంతమాత్రంగానే ఉంది. సాయం కోసం ఏళ్లతరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఈ సారి కూడా వట్టిమాటలతో సరిపెట్టకుండా పూర్తిసాయాన్ని తక్షణమే విడుదల చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ముందుగానే అంచనా వేసినట్లుగానే మొంథా అల్లకల్లోలం సృష్టించింది. ప్రత్యేకించి కోస్తా జిల్లాలన్నింటి మీద తుపాన్ తీవ్ర ప్రభావం చూపినప్పటికీ, కోనసీమ, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. నష్టానికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికలను ప్రభుత్వం రూపొందించాల్సి ఉంది. తుపాన్ కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా నివారించడం ఒక సానుకూల పరిణామం. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది తుపాన్ బాధితులుగా మారినట్లు, 76 వేల మందికి పైగా పునరావాస శిబిరాలకు తరలించినట్టు, తుపాన్ కారణంగా ముగ్గురు మృతి చెందినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంతో పోలిస్తే అధికార యంత్రాంగం ఈసారి మరింత అప్రమత్తంగా వ్యవహరించింది. పెనుగాలుల హెచ్చరికల నేపథ్యంలో జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి మంత్రుల వరకు మారథాన్ సమీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశర చేశారు. రెవిన్యూ, విద్యుత్‌తో పాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఆశా, అంగన్‌వాడీ, పారామెడికల్ సిబ్బంది ప్రశంసనీయమైన కృషి చేశారు. కొందరు ఎంఎల్‌ఏలు, ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలు కూడా బాధిత ప్రజల వద్దకు వెళ్లడం, వారి కష్ట నష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయడం మంచిదే. అయితే ఇదే చొరవతో ఇప్పుడు బాధితుల కన్నీళ్లు తుడవాలి. సామాన్యుల నుంచి రైతుల వరకు అనేకులు తీవ్రంగా నష్టపోయారు. వారిని గుర్తించి ఆదుకోవడం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం.

# అన్నదాతల అరిగోస

మొదటిపేజీ తరువాయి..

చూపింది. అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురవడంతో పంట పొలాలను వరద ముంచెత్తింది. వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. వరి, పత్తి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వరి చేలల్లో ధాన్యం మొత్తం నేలరాలాయి. పొలాల్లో ఇసుక మేటలు వేసింది. వాగులు, వంకలు పొంగి పొర్లగా చెరువులు, కుంటలు అలుగు పారుతున్నాయి. మొంథా తుపాను రైతుకు తీరని వ్యథను మిగిల్చింది. తుపాను ప్రభావంతో జనగామ జిల్లాలో పత్తి, వరి, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. పలుచోట్ల రోడ్లు దెబ్బతినగా, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. రఘునాథపల్లి మండలంలో వరద ముంచెత్తడంతో వందల ఎకరాల్లో వరి



పొలాలు నీట మునిగాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట, చేతికొచ్చే సమయంలో వర్షార్పణమవ్వడంపై రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. తుపాను ప్రభావంతో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో తీవ్ర పంట నష్టం వాటిల్లింది. కొత్తపల్లిలో వరదకు పడకేసిన వరిని కట్టలుగా కడుతూ పంటను పరిరక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. నల్లబెల్లి, పర్వతగిరి మండలం కల్లెడ, నర్సంపేట, పరకాల నియోజకవర్గాల్లో వరి పూర్తిగా దెబ్బతింది. గీసుకొండ మండలంలోని వరి పొలాలు నేలవాలి గత మూడు రోజులుగా నీళ్లలో నానుతున్నాయి. మరి కొంతమంది రైతుల పొలాల్లో పంటలు బురదలో కుళ్లిపోయి కంపు కొడుతున్నాయి. పత్తి సైతం తమకు కన్నీటినే మిగిల్చిందని రైతులు ఆవేదన వెలిబుచ్చారు. తడిసిన పంటను కొనుగోలు చేసి, కనీస మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొంథా ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అతలాకుతలమైంది. అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చింది. వరి పొలాల్లో ఇసుక మేటలు వేయగా, ఆరబోసిన ధాన్యం నీటి పాలైందని అన్నదాతలు వాపోయారు. సైదాపూర్ మండలంలో పంట పొలాల్లో ఇసుక మేటలు వేసి, వరి కోసే పరిస్థితి లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం నీటి పాలవటంతో ప్రభుత్వ సాయం కోసం దీనంగా ఎదురు చూస్తున్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 15 మండల్లాలోని 183 గ్రామాల్లో 34,127 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 30,565 ఎకరాల్లో వరి 3,512 ఎకరాల్లో పత్తి దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక నివేదిక తయారు చేశారు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హుస్నాబాద్, హుజూరాబాద్ పరిధిలోని పలు మండల్లాలో భారీ నష్టం వాటిల్లింది. హుజూరాబాద్, చిగురుమామిడి, సైదాపూర్, శంకరపట్నం మండలాల్లో 20 సెంటీమీటర్లపైనే వర్షపాతం నమోదైంది. రాత్రి పూట కురిసిన భారీ వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిచింది. పొలాలు పూర్తిగా చెరువులను తలపిస్తున్నాయి. వర్షం కురిసిన మరుసటి రోజు ఉదయం పొలాలకు వెళ్లి చూసిన రైతుల గుండె చెరువైంది. రూ.లక్షలు పెట్టుబడి పెట్టి పండిస్తే ఏం మిగలలేదని వాపోతున్నారు. అప్పుతెచ్చి మరీ పెట్టుబడులు పెడితే ఆశలు అడి ఆశలయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో పంట నష్టం జరగలేదని అన్నదాతలు తెలిపారు. పంట పొలాల్లోని వరి నేలకొరిగి రైతులను కోలుకోకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కోతకు వచ్చిన పంట తడిచిపోయి తీవ్రంగా నష్టపోయామని అన్నదాతలు తెలిపారు. కోతకోసి ఆరపోసిన వడ్లు వర్షానికి కొట్టుకుని పోయి నోటికాడికి వచ్చిన ముద్ద నీళ్ల పాలైందని విలపిస్తున్నారు. కొన్నిచోట్ల పంట మొలకెత్తిందన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. ముందుగానే కౌలు చెల్లించి సాగు చేసిన వారు ఆర్థికంగా నష్టపోయారు. చేతికొచ్చిన పంట వర్షార్పణం కావడంతో ప్రభుత్వ సాయం కోసం కౌలు రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. రైతే రాజు అంటున్న ప్రభుత్వం, పరిహారం అందిస్తే తప్ప తమకు మరో పంట వేయడానికి మార్గం లేదని చెబుతున్నారు. కరీంనగర్‌లో లోయర్ మానేరు గేట్లు ఎత్తటంతో 20 వేల బాతు పిల్లలకు గాను 16 వేలు మృత్యువాత పడ్డాయి. సుమారు 20 లక్షల మేర నష్టం వాటిల్లిందని, తమ జీవనాధారం పోయిందని పెంపకందారులు ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుపాను కారణంగా సిద్దిపేటలో నీట మునిగిన పంట పొలాలను మంత్రి పొన్నం పరిశీలించారు. రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గం పూర్తిగా జలమయమైందని, ఆ ప్రాంతాల్లో వేల ఎకరాల్లో వరి పంట కొట్టుకుపోయిందన్నారు. హుస్నాబాద్‌లో పర్యటించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు. అలాగే ఈ తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు కేంద్రం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## 3నుంచి నిరవధికంగా కాలేజీల బంద్

మొదటిపేజీ తరువాయి..

విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై గత 6 నెలలుగా ప్రభుత్వంతో చర్చలు జరిపి ప్రస్తుతం రూ.1200 కోట్ల ఇవ్వాలని అడిగాం. మిగిలిన బకాయిల చెల్లింపులపై రోడ్ మ్యాప్ రూపొందించాలని కోరాం. కేవలం రూ.300 కోట్లు ఇచ్చారు.. ఇంకా రూ.900 కోట్లు దీపావళికి ఇవ్వాలని అడిగాం. నవంబరు ఒకటి నాటికి పెండింగ్ బకాయిలు మొత్తం ఇవ్వాలని కోరాం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు అందరినీ కలిశాం. అధికారులు మా విజ్ఞప్తిని పెడచెవిన పెట్టారు. మమ్మల్ని ప్రభుత్వం బెదిరింపులకు గురి చేస్తోంది. మా మీద విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వృత్తి విద్యా కాలేజీలు నవంబర్ 3 నుంచి నిరవధిక బంద్ చేస్తున్నాం. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి.. రేపటిలోగా మంచి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం. బంద్ సమయంలో పరీక్షలు వాయిదా వేయాలి. నవంబర్ 6న అన్ని కాలేజీల స్టాఫ్, సిబ్బందితో కలిసి దాదాపు లక్ష మందితో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తాం. నవంబర్ 10 లేదా 11న 10 లక్షల మంది విద్యార్థులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తాం. ఒకటి.. రెండు కాలేజీలకు ఎందుకు బకాయిలు చెల్లించారు. 10శాతం లంచం తీసుకొని ఇచ్చారా. ఆ కాలేజీలపై విచారణ జరపాలి. అత్యంత ఫ్రాడ్ జరిగే దగ్గర విచారణ జరపాలి. ఎమ్మెల్యేలు, అధికారుల ఇళ్ల ముట్టడి చేస్తాం.

## 3నుంచి మెట్రో వేళల్లో మార్పులు

మొదటిపేజీ తరువాయి..

గమనిస్తే.. సోమవారం నుంచి శుక్రవారం: ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11.45 వరకు., శనివారం: ఉదయం 6గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు., ఆదివారం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు. సర్వీసులు అందుబాటులో ఉంటాయి.

## వరదల నష్టాన్ని అంచనా వేసి పంపండి

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. జిల్లాలలో జరిగిన పంట నష్టం తో పాటు, రహదారులు, నీటి వనరులు, పశువులు, ప్రాణ నష్టంతో పాటు ఇతర ప్రాథమిక వివరాలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల కాలంలో ఏవిధమైన సూచనలు లేకుండా 25 నుండి 30 సెంటీమీటర్ల వర్షపాతం ఆకస్మికంగా కురుస్తోందని, ఈ నేపథ్యంలో అత్యవసర సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లాల వారీగా ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సి.ఎస్ సూచించారు. తుఫాన్ ప్రభావంతో ఆయా జిల్లాలలో దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ లైన్లు, నీటి వనరులకు తాత్కాలిక పునరుద్ధరణ పనులు ముమ్మరంగా చేపట్టినట్టు అధికారులు పేర్కొన్నారు. ఎక్కడైనా అంగన్వాడీ భవనాలు, పాఠశాల భవనాలు ధ్వంసం అయితే వాటి పునరుద్ధరణకు వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్టు సీఎస్ తెలిపారు. అదే విధంగా తరచుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. నష్టపరిహారం అందించేందుకు వీలుగా నష్టం వివరాలను సోమవారం వరకు పంపించాల్సిందిగా కోరారు. ఎలాంటి అలసత్యం లేకుండా పునరావాస చర్యలు తీసుకోవాలని కోరారు.

# కారు షెడ్డుకు..

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే చనిపోతే ఎన్నికలు తీసుకొచ్చిన కసాయే కెసిఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సెంటిమెంట్ రాజేయాలని చూస్తోందని అన్నారు. పదేళ్లు బీఆర్ఎస్ వ్యక్తి ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నా సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదో ఆలోచించండని సీఎం రేవంత్ అన్నారు. తాడు బొంగరం లేని బీజేపీ ఇక్కడ అభివృద్ధి చేస్తామని అంటోందని ఎద్దేవా చేశారు. బోరబండలో అడిగినోళ్లందరికి రేషన్ కార్డులు ఇచ్చామని.. ఆడబిడ్డలకు ఫ్రీ బస్సు ఇస్తే బీఆర్ఎస్ కు కడుపు మండుతోందని.. ఆడబిడ్డలు పైసా లేకున్నా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే.. ఐదేళ్లు మహిళా మంత్రి లేదని.. తాము అధికారంలోకి రాగానే ఇద్దరు మహిళలను మంత్రులను చేశామని అన్నారు సీఎం రేవంత్. మాగంటి గోపినాథ్ ఎప్పుడైనా అసెంబ్లీలో ప్రజాసమస్యలు ప్రస్తావించారా అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కావాలంటే నవీన్ యాదవ్ ను గెలిపించాలని అన్నారు సీఎం రేవంత్. సిఎం వెంట ప్రచారంలో నవీన్ యాదవ్, మంత్రి అజారుద్దీన్ ఉన్నారు.




सत्यमेव जयते

MINISTRY OF SOCIAL JUSTICE & EMPOWERMENT
GOVERNMENT OF INDIA

DEPARTMENT OF SOCIAL JUSTICE & EMPOWERMENT
announces
SCHOLARSHIPS FOR STUDENTS
belonging to Scheduled Castes & Other Disadvantaged Groups to pursue School Education under the
Pre-Matric Scholarships Scheme for SCs & Others for the Year 2025-26

Component 1: Pre Matric Scholarship for SC Students

| ELIGIBILITY | SCOPE | ENTITLEMENT |
|---|---|---|
| Students belonging to SC category<br>Parents'/Guardians' annual income not exceeding Rs 2.50 Lakh | Students studying in class IX and X in recognised schools<br>Applications are accepted and verified by the State Government/Union Territory<br>Coverage of the poorest households | Academic allowance for Day Scholar-Rs. 3500 and Hosteller-Rs. 7000 per annum<br>10% extra allowance for Divyang (specially abled) students |

Component 2: Pre Matric Scholarship for Children of parents/guardians engaged in unclean and hazardous occupation

| ELIGIBILITY | SCOPE | ENTITLEMENT |
|---|---|---|
| Students whose parents/guardians are engaged in unclean and hazardous occupation<br>No income limit criteria | Students studying in classes I to X in recognised schools<br>Applications are accepted and verified by the State Government/ Union Territory<br>Coverage of the poorest households | Academic allowance for Day Scholar-Rs. 3500 and Hosteller-Rs. 8000 per annum<br>10% extra allowance for Divyang (specially abled) students |

Student should have a valid Mobile Number, Aadhaar Number (UID), Aadhaar seeded Bank Account, Income Certificate, Previous Year Marksheet and Caste Certificate

Scheme guidelines and detailed eligibility criteria available on below mentioned link:
https://socialjustice.gov.in/schemes/23

Scan QR Code for Scheme Guidelines

# ఆదివాసి గుడాలకు అందని ప్రభుత్వ పథకాల ఫలాలు

– ఏమిటా పాపం ఎందుకింత నిర్లక్ష్యం – పేరుకే నా ప్రభుత్వ పరిపాలన – పల్లెల్లో కనిపించని ప్రభుత్వ ప్రజా పరిపాలన







**కొమురం భీమ్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి :** మనకు స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలకు పైబడి నా ఇంకా పల్లెల్లో ప్రజా పరిపాలన లేకపాయే ప్రభుత్వాలు మారిన పల్లె పంచాయితీ పరిస్థితి మారదాయే ఏమిటా నిర్లక్ష్యం ఎందుకింత నిర్లక్ష్యం ప్రభుత్వానికి కనిపించని పల్లెవాసులు పేరుకే నా ప్రభుత్వ పరిపాలన పట్టణాలకే పరిమితయేన ప్రజా పరిపాలన అనడంలో సందేహం లేదంటున్న పల్లెవాసులు కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండల కేంద్రంలోని నవేగం గ్రామపంచాయతీకి నీటికి కూడా అందని ప్రభుత్వ ఫలాలు ఇక్కడ పంచాయతీ వ్యవస్థ కాన రాకుండా కాగితాలకే పరిమితమాయేన పంచాయితీ పరిపాలన అనడంలో సందేహం లేదంటున్న పల్లెవాసులు ఈ గ్రామపంచాయతీ పరిధిలోకి ఏడు గ్రామాలు 1. లక్ష్మంపూర్ 2. కంకర గూడ 3.డోంగ్ర 4.ఉర్వేత గూడ 5.టోక్కి గూడా(1) 6.టోక్కిగూడా (2) 7.నవేగం. గ్రామాలకు వెళ్లాలంటే సరైన రహదారి లేక నానా అవస్థలు పడుతున్న ఇక్కడి ప్రజలను ప్రభుత్వం పట్టించుకునే పాపాన పోలేక ప్రభుత్వ అధికారులు ఇక్కడ సరిగ్గా పనిచేయలేని



పరిస్థితి ఈ ప్రజలకు ఇంతటి టెక్నాలజీ యుగంలో కూడా వీరికి టెలి కమ్యూనికేషన్ అందుబాటులో లేకపోవడం అత్యవసర సమయంలో పల్లె ప్రజలు పడుతున్న పల్లె ప్రజల గోస అంతో ఇంతో కాదు వర్ణనాతీతం ఏమాయి పాయే ప్రభుత్వ పరిపాలన పల్లె ప్రజలను పట్టించుకోని ప్రభుత్వమ కండ్లుండి చూడలేని కబోదిలా వ్యవహార శైలి పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజానీకం ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం నవేగం గ్రామపంచాయతీకి గ్రామాలకు పంచాయితీకి సరైన మట్టి రోడ్ల నిర్మాణం చేపట్టి పల్లెల్లో ప్రజా పరిపాలన ఏర్పాటుకు అన్ని విధాలుగా ప్రభుత్వ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి పల్లె వాసులకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందే విధంగా చూడాలని కోరిన స్థానికులు

**మాజీ ఉపసర్పంచ్ సిడం నానాజీ :** మా ఊరికి నేటికి కూడా సరైన రోడ్డు మార్గం లేక మేము నానా అవస్థలకు గురికావాల్సి వస్తుంది అత్యవసర సమయంలో మా పరిస్థితి వర్ణనాతీతం కొద్ది పాటి ఆలస్యంతో ప్రాణాలు పోయిన సందర్భాలెన్నో ప్రభుత్వాలు మా కోసం పని చేయకపోగా మా గురించి పట్టించుకున్న పాపాన పోలే మాపై ఎందుకింత నిర్లక్ష్యం మా ప్రాణాలకు రక్షణ లేదా ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి మా జీవన పరిస్థితులపై మా పల్లె పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ వాయిస్తూ మా పంచాయతీకి మా పల్లెలకు మట్టి రోడ్లు సరైన బిటి రోడ్డు నిర్మాణం చేపట్టి మా ఊరిలో ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ పరిపాలన డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి వ్యవస్థ పాఠశాల నే టికి కూడా లేకపాయే మా పిల్లల బంగారు భవిష్యత్తు కోసం విద్య నేర్పుటకు వెంటనే ఉపాధ్యాయులు వచ్చి మా పిల్లలకు విద్య అందించేలా ప్రత్యేక శ్రద్ధ వాయించాలన్నారు.

# నేటి వరకు కార్మికుల పక్షాన ఉంటూ కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టింది ఏఐటీయూసీ మాత్రమే

– సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ నాయకులు – శ్రీరాంపూర్ ఏరియాలో ఘనంగా ఏఐటీయూసీ 106వ వార్షికోత్సవాలు

**మంచిర్యాల, 31, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** నేటి వరకు కార్మికుల పక్షాన ఉంటూ కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టింది ఏఐటీయూసీ మాత్రమే అని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు అన్నారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 106వ వార్షికోత్సవాలను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ జెండాను శ్రీరాంపూర్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరు కొమురయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరు కొమురయ్యలు మాట్లాడుతూ, దేశానికి సంపూర్ణ స్వాతంత్రంతో పాటు, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు



దేశాన్ని విడిచి వెళ్లాలని పోరాడుతూనే కార్మికుల అనేక కష్టాలను, బాధలను, ఆకలి, దారిద్రం, పేదరికానికి గురవుతున్న కార్మికులకు అండగా నిలబడేందుకు 31, అక్టోబర్, 1920న బొంబాయి నది సముద్రంలో రూపుదిద్దుకున్న పడవలో సమావేశమై ఏఐటీయూసీ యూనియన్ ను స్థాపించడం జరిగిందన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు కార్మికుల పక్షాన ఉంటూ కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టడం జరిగిందని, అనేక పోరాటాల ద్వారా ఏఐటీ యూసీ నాయకత్వంలో అనేక చట్టాలను కార్మికులకు సాధించి పెట్టడం జరిగిందన్నారు. కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి సాధించి పెట్టుకున్న 44 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లుగా మార్చి బడా పెట్టుబడిదారీ వ్యవస్థను లాభాలు చేకూర్చేచె ప్రయత్నాలను చేస్తుందని, అదేవిధంగా సింగరేణిలో కార్మికులకు లాభాల వాటా, దీపావళి బోనస్ తదితర అనేక హక్కులు సాధించి పెట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల పక్షాన ఉండి అనేక హక్కులు సాధించి పెట్టడానికి ఏఐటీయూసీగా కృషి చేస్తామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శులు చంద్రమౌళి, దాడి రాజయ్య, మోతె లచ్చన్న, గునిగంటి నర్సింగరావు, ఆడేపు మల్లికార్జున్, నాగేశ్వరరావు, నాయకులు సంతోష్, జిపి రావు, పరుశురాం, విక్కీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలకేంద్రాలలో బాల్య వివాహాలపై అంగన్వాడీ కేంద్రాలలో ఆంగన్వాడీ టీచర్లకు అవగాహనసదస్సు.....

జిల్లా కోర్డినేటర్ సంతోష్, ఆధ్వర్యంలో....





**చింతలమానేపల్లి, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) :** కొమరంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి, బెజ్జూర్ మండలకేంద్రాలలో బాలల సంరక్షణ విభాగం, సురే ఎన్ జిఓ,ఆధ్వర్యంలో డిసిపి ఓ బురసా మహేష్, సిడిపిఓ విజయ లక్ష్మి ఆదేశాల మేరకుచింతల మానేపల్లి, బెజ్జూర్ మండలఅంగన్ వాడి కేంద్రాలలో అంగన్ వాడి టీచర్ల కు సమావేశం జిల్లా కోర్డినేటర్ బి సంతోష్, మండలకోర్డినేటర్ ఎం.దేవాజీ బాల్య వివాహలపై అవగాగానసదస్సు కార్యక్రమం నిర్వహించారు.

అనం తరం వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధ మని నేరమని, 2006 సంవత్సరములో ప్రభుత్వం బాల్య వివాహ నియాత్రంణ చట్టం తీసుకొచ్చిందని, అదేవిదంగా బాల్యవివాహాలు చేసుకోరాదని, చేసినట్ల యితే అంగవైకల్యము, బలహీనంతంగా ఉంటారని, టీచర్స్ మీరుగ్రామాలలో ఉంటారని బాల్యవివాహాలు గుర్చి గ్రామాలలో అవగాహనకల్పించి నియత్రించాలని, వివాహ వయసు లేనిచో వివాహం చేసుకోరాదని, చట్టావిరుసద్ధంగా వివాహం చేసుకున్నట్లయితే 2 లక్షలు జరిమానా విధించబడుతాయని, అమ్మాయికి 19, అబ్బాయికి 21వయసు కల్గి ఉండాలని సూచించారు. గ్రామాలలో బాల్యవివాహాలు జరిగినట్టు, బాలల అక్రమ రవాణా చేసినట్లు, సమాచారం ఉంటే వెంటనే జిల్లా బాల్య సంరక్షణ అధికారికి లేదా పోలీస్ శాఖ కు తెలుపాలని, అంగన్ వాడి టీచర్లు ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్, మండలం కోర్డినేటర్, సూపర్ వైజర్ అరుణ, బెజ్జూర్ మండలం,, చింతల మానేపల్లి, ఆయా గ్రామాల అంగన్ వాడి టీచెర్స్ పాల్గొన్నారు.

# వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**మంచిర్యాల, 31, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మొంధా తుఫాన్ ప్రభావంతో మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో నేలకొరిగిన పంటలను శుక్రవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పంటలను పరిశీలించి రైతులను పరామర్శించారు . పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షంతో నష్టపోయిన పంటలను రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి ఎకరానికి వచ్చే పంట దిగుబడి మొత్తానికి కనీస మద్దతు ధర రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని రఘునాథ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన పంట నష్టం జరిగినప్పుడు రైతులకు భీమా అందడం లేదని, ఇప్పటికైనా రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎనగందుల కృష్ణ మూర్తి, మాధవరపు వెంకట రమణ రావు, బేతు రవి, అశ్విన్ రెడ్డి, ఇలవేణి సతీష్, ప్రేమ్ సాగర్, మారు వెంకట్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జీసీసీల ద్వారా రైతుల పంటల కొనుగోళ్లను చేపట్టాలే!

**బజార్ హత్నూర్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లాలోని ఐటీడిఏ అధ్వర్యంలో ప్రతీ మండలంలో జీసీసీలు ఉంటాయి.

ఇవి ఆయా గ్రామాలలోనిగిరిజన,గిరిజనేతరులకు నిత్య అవసరం సరుకులు, రేషన్ బియ్యంలు పంపిణీ చేస్తుంటారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (జీసీసీ)ల రైతులవద్ద నుంచి వారు పండించిన పంటలను గిట్టుబాటు ధరకు కొని,జీసీసీ గోడౌన్లలో భద్ర పర్చి తరువాత కంపెనీకి ఎగుమతి చేసేవారు. ఐటీడిఏ అధ్వర్యంలో కూడా విశాఖపట్నం, భద్రాచలం, ఇంకా దేశంలోని పారిశ్రామిక సంస్థకు విక్రయించటం లేదా గిరిజన యువ కులకు ఉపాధి కల్పిస్తూ ఐటీడీఏ పరిదిలలో సోయా బీన్ ఆయిల్ మిల్లులు, ఫోల్ట్రీ ఫారంలు, ఇంకు బెటర్, తదితరలాంటి కంపెనీ లు పెట్టి అటు యువత కు ఉపాధి, ఇటు రైతుల పంటలకుమద్దత్తుగా నిలిచేది. ప్రస్తుతం ఐటీడీఏ గిరిజన రైతులు పండించిన పంటలు కొనటానికి ముందుకు వచ్చినట్లు కనిపించడం లేదు. ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కువ గిరిజన రైతులే ఉన్నారు. జిల్లాలో అధికంగా మొక్క జొన్న, సోయాభీన్, పత్తి, కంది, మిర్చి పంటలు రైతులు పండించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పెద్ద మొత్తంలో రైతుల పంటలు దెబ్బ తిన్నవి. ఐనా ఉట్నూర్లో గిరిజన సమాజం కోసమే ఉన్న సంస్థ కేవలం విద్యా, వైద్యం, ఇతర అభివృద్ధి పనులు, కాంటాక్టర్ ద్వారా చేపట్టి పనులు చేయిస్తుంది. గిరిజన రైతులు ఏం పాపంచేశారనివారు పండించిన పంటలు గతంలో లాగా కొనడంలేదని విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా ఐటీడీఏ శాఖ జీసీసీల ద్వారా రైతులకు మేలు జరుగునట్లు చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయాలనీ వారి కోరిక.

# బజార్ హత్నూర్‌లో ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం




**బజార్ హత్నూర్, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి) :** బజార్హత్నూర్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవంశుక్రవారంరోజునిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కార్యాలయంలో,జెండాల గద్దెల వద్ద ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరణ చేశారు.. అనంతరం జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు కీర్తి వెంకటరమణ, బజార్ హత్నూర్ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్లు మాట్లాడారు. కార్మికుల సమస్యలు తీర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, ప్రేమ్దాస్, సురేష్, భోజన్న, పరుశురాం ,పలువురుసభ్యులు,భవన నిర్మాణ, ఆటో డ్రైవర్లు కార్మికులుతదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ బీజేపీ కార్యాలయంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఈరోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ భూమయ్య మాట్లాడుతూ నిజాం మెడలు వంచి, రజాకార్లను తరిమికొట్టి, స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యం చేసిన ధీరోద్ధాత్తుడు. భారతదేశ తొలి హోమ్ మంత్రివర్యులు, మాజీ ఉపప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ శ గాదె విలాస్. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దశరథ్ పోశెట్టి. బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు అలివేలు. కమల్ నాయన్ . బిజెపి నిర్మల్ జిల్లా మాజీ కార్యదర్శి కోరిపల్లి శ్రావణ్ రెడ్డి.బిజెపి మహిళా మోర్చా నిర్మల్ జిల్లా అధ్యక్షులు రజిని వైద్య. బిజెపి నిర్మల్ జిల్లా నాయకులు రచ్చ మల్లేష్. ఎస్ పి రమేష్. రావుల రాము గారు. లింబాద్రి. పొన్నం నారాయణ గౌడ్. రాజేందర్ ద్యాగ ప్రకాష్. పంతికే ప్రకాష్ లు పాల్గొన్నారు.

# జిల్లాలో దళితుల భూములకి రక్షణ ఏది



**సోన్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని పాక్ పట్ల గ్రామంలో దళితుల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించిన గ్రామ విడీసీ సభ్యులపై చర్యలు తీసుకొని దళితుల భూమిని తిరిగి వారికి అప్పగించాలని లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని కలెక్టర్, ఎమ్మార్వో కార్యాలయాలను ముట్టడిస్తామని జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ హెచ్చరించారు, గత రెండు రోజుల క్రితం దళితుల పట్టా భూమిలో దౌర్జన్యంగా మట్టి రోడ్డు వేశారని దానిని వెంటనే తొలగించి బాధితులకు న్యాయం చేయాలని సోన్ మండల ఎమ్మార్వో ని కలిసి ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేసిన ఎందుకు ఆలస్యం చేస్తున్నారని అన్నారు. మట్టి రోడ్డు వలన అక్కడ ఉన్న పంట పొలాలకు నీరు అందించే కాలువ పూడికతో నిండిపోవడం వలన పంటలకు నీరు లేక ఎండిపోతున్నాయని 24 గంటలలో అక్కడ మట్టి రోడ్డుని తొలగించకపోతే ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ వెంటనే జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు,ఆలస్యం అయితే విషయాన్ని రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని అన్నారు. జిల్లా నాయకులు రవి, సుధీర్, రమేష్, బోర ముత్యం, బోర చిన్న గంగన్న, బోర నడిపి నర్సయ్య, బోర శ్రీనివాస్ తదితరలు ఉన్నారు.

# రేపటి నుండి సోయా కొనుగోళ్ల టోకెన్స్ జారీ

– ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) :** రేపటి నుండి ప్రభుత్వ సోయా కొనుగోళ్ళ కు సంబంధించిన టోకెన్‌లను రైతులకు అందజేస్తారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. పి.ఎ.సి.ఎస్. కేంద్రాలకు వెళ్లి రైతులు టోకెన్ లు తీసుకోవాలన్నారు. రైతులు పట్టాపాస్ పుస్తకం తో పాటు రైతు బంధు బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు ఇవ్వాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని సాకర్యాలు కల్పిస్తారన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ పంటను అమ్మి రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు. ఇప్పటికే అన్ని కేంద్రాల్లో గన్నీ బ్యాగులను అందజేసామని తెలిపారు.

# ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 5 వేల ఆర్థిక సాయం



**ఖానాపూర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్ ఖానా పూర్ మండల అసోసియేషన్ తరపు తోటి ఫోటోగ్రాఫర్ ఇటీవల ప్రమాదం గురికాగా 5వేల నగదు రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు అధ్యక్షులు గుగ్గిళ్ళ ఎల్లయ్య తెలిపారు మాసాయిపేట గ్రామం కడెం మండలానికి చెందిన అట్ట మధుకర్ ఫోటోగ్రాఫర్ ప్రమాదవశాత్తు బైక్ ఢీకొని చేయి విరిగిందని జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ తరపున రాష్ట్ర నాయకులు చింతామణి శ్రీనివాస కృష్ణ తలారి సాయికుమార్ భూమి సాయిరాజ్ తోపాటు ఖానాపూర్ మండల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లయ్య పెద్ద నరసయ్య గింజల రాజేష్ తదితరులు బాధితుని పరమాశించి సహాయం అందించినట్లు తెలిపారు.

# అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించిన ఫైర్ స్టేషన్ సిబ్బంది



**ఖానాపూర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** ప్రతి శుక్రవారం అగ్ని ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ఖానాపూర్ అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో ఇషన్ ప్రైవేట్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించే విధానాలను ప్రదర్శన ద్వారా చూపించారు ప్రమాదాలు జరిగినట్లయితే వెంటనే 101 నెంబర్ కు ఫోన్ చేయాలని ఫైర్ సేఫ్టీ అధికారి జావిద్ అలీ సిబ్బంది కదిరి ఖాన్ మహేందర్ సాయి చరణ్ నరేష్ మనోజ్ నాతో పాటు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఖానాపూర్ అగ్నిమాపక కేంద్ర సమాచారానికి స్టేషన్ నెంబర్ 87126 9922 2 నంబర్ కు ఫోన్ చేయాలని కోరారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ సర్దార్ వల్లభాయ్ ఏక్తా దివస్ సందర్భంగా 2 కె రన్లో పోలీసులు






**ఖానాపూర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** పోలీస్ అమరవీరుల సంస్కరణ తోపాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎక్త దివస్ సందర్భంగా ఖానాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ మహిళా ఎస్సై జ్యోతిమణి ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలోని జంగల్ అనుభవం సాయి దేవాలయ ప్రాంగణం నుండి కొమరం భీమ్ చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించారు కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు యువకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు ఇందులో మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజురా సత్యం డాక్టర్ కిరణ్ కుమార్ రిటైర్డ్ ఆర్మీ చౌకత్ పాషా తో పాటు అధిక సంఖ్యలో పాల్గొని పోలీస్ అమరవీరుల సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎక్కువ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అధిక సంఖ్యలో పాల్గొన్న వారిని సిఐ అజయ్ కుమార్ అభినందించారు.

# జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా 2కే రన్




**జన్నారం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా(రాష్ట్రీయ ఏక్తా దివస్) లక్సెట్టిపేట సిఐ రమణమూర్తి ఆదేశాల మేరకు జన్నారం పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున 2కే రన్ నిర్వహించారు. ఏ ఎస్సై లు ఉమేష్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ధర్మారం చౌరస్తా వరకు 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా టు కే రన్ నిర్వహించడం జరిగిందని దేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి ఎనలేనిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆశ్రమ పాఠశాల పి.డి గణేష్ రాథోడ్,యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## తుఫాను వల్ల నష్టపోయిన నివేదికను పంపండి

- శాఖల వారీగా తుపాను నష్టాలను తక్షణమే పూర్తిస్థాయిలో సేకరించాలి
- నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం






**నాగర్ కర్నూల్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవలే మొంథా తుపాను వల్ల సంభవించిన నష్టాలను వెంటనే శాఖల వారీగా సేకరించి అందజేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు పి.అమరేందర్, దేవ సహాయం వ్యవసాయ, నీటిపారుదల, పంచాయతీరాజ్, గృహ నిర్మాణ, ఆర్ అండ్ బి, వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. శాఖల వారీగా జరిగిన నష్టాలను తెలియజేస్తూ వాటి పునరుద్ధరణకు అయ్యే ఖర్చు అంచనాలను కూడా పంపాలని వారు తెలిపారు. నష్టాల అంచనాలు ఖచ్చితంగా ఉండాలని, ప్రత్యక్షంగా చూసి రాయాలని, వాటి ఫోటోలు వీడియోల తో సహా పంపాలని తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో నష్టాల వివరాల సేకరణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ.... మండల వారీగా అన్ని శాఖలకు సంబంధించిన నష్టాల పై ఆరా తీశారు. తాత్కాలిక పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టాలని, శాశ్వత పనుల కోసం అంచనాలను తయారు చేసి శనివారం సాయంత్రం నాటికి పంపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఏ ఒక్కరికి నష్టం జరగకుండా క్షుణ్ణంగా పరిశీలించి నష్టాల వివరాలను కచ్చితంగా ప్రభుత్వం అందజేసిన ఫార్మేట్ ఆధారంగానే పంపించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల వారిగా దెబ్బతిన్న పంటల నష్టాల వివరాల పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో జిల్లాలు దెబ్బతిన్న రోడ్లు భవనాలు ఇతర ప్రభుత్వ భవనాలు పాఠశాలలు, అంగన్వాడీలు, కళాశాలలు, వసతి గృహాలు ఇతర ప్రభుత్వ ప్రైవేటు వ్యక్తుల దెబ్బతిన్న నష్టాలను శాఖల వారీగా అందించాలన్నారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆవులు, గేదెలు, మేకలు, గొర్లు కోళ్ల వివరాలను స్పష్టంగా సేకరించి అందజేయాలని కోరారు. జిల్లాలో ఎక్కడ అంటువ్యాధులు రాకుండా చర్యలు గ్రామపంచాయతీ అధికారులు తక్షణ చర్యలను తీసుకోవాలని సూచించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లాల కలెక్టర్లు తో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ సమావేశానికి అదనపు కలెక్టర్లు హాజరై జిల్లాలో జరిగిన నష్ట వివరాలను, చేపట్టిన సహాయక చర్యల కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కు అదనపు కలెక్టర్లు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ విజయ్ కుమార్, ఇరిగేషన్ ఈఈ పార్థసారథి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవి కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను.. తండాను ముంచేసింది

- అర్ధనాథులతో సహాయం కోసం ఎదురుచూస్తున్న గిరిజనులు
- ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందించాలి
- పట్టించుకోని పాలకులు - ఇప్పటివరకు గ్రామాన్ని సందర్శించని జిల్లా కలెక్టర్ అయ్యా..? - సిపిఎం పార్టీ ఆరోపణలు









**నాగర్ కర్నూల్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తుఫాన్ నేపథ్యంలో 250 కుటుంబాల మార్లపాట్ తండాను వరదలతో ముంచేసింది. శనివారం నాగర్ కర్నూలు జిల్లాలోని మార్లపాటు తండాలో సిపిఎం బృందం సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నాలుగు రోజుల నుంచి సహాయం కోసం ఎదురుచూస్తున్న గిరిజనులుబురదతో నిండిపోయిన ఇండ్లు అన్ని వదిలి కట్టుబట్టతో ప్రాణాలు రక్షించుకున్న గిరిజనులుఐదు రోజులైనా కరెంటు సౌకర్యం, నీళ్ల సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న గిరిజనులుఆకలితో అలమటిస్తున్న గిరిజనులు సహాయం కోసం ఎదురుచూస్తున్న సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ దుయ్యబట్టారు. వర్షం వచ్చి ఐదు రోజులు అయిన కరెంటు సౌకర్యం లేక మంచినీళ్లు దొరకగా తీవ్రమైన ఇబ్బందులు గిరిజనులు ఎదుర్కొంటున్నారని కరెంటు సౌకర్యం కల్పించి మంచి నీళ్లు బోర్లు మోటర్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు కట్టుబట్టతో వెళ్లిపోవడంతో పండించిన ధాన్యంతో పాటు ఇంట్లో ఉన్న ఆహార ధాన్యాలు మొత్తం తడిసిపోయి ఊరంతా మునిగిపోయి పాడవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ అయ్యా సందర్శించి ప్రతి కుటుంబానికి నష్టపోయిన వాటిని అంచన వేసి ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఊరంతా మునిగిపోవటంతో చదువుకున్న విద్యార్థుల సర్టిఫికెట్లు ఆధార్ కార్డులు రేషన్ కార్డు భూమి పట్టా పాస్ పుస్తకాలు ఉపాధి హామీ పుస్తకాలు కొట్టుకుపోవడంతో దిక్కుతోచని స్థితిలో గిరిజనులు ఉన్నారని వాటన్నిటిని పునరుద్ధరించి ప్రత్యేక ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వమే నేరుగా అన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంట్లో ఉన్న నగదు బంగారము వరదలు కొట్టుకుపోయాయని గిరిజన మహిళలు తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఒక్కొక్క కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయంతో పాటు ఆహార ధాన్యాలు సంవత్సరం పాటు అందే విధంగా చర్యలు చేపట్టాలని అందించాలని డిమాండ్ చేశారు. ఎస్ ఎల్ వి సి రిజర్వాయర్ నిర్మాణం చేయడంతో మార్లపాడు తండా పునరావాసం ఏర్పాటు చేయకుండా అక్కడే నివాసం ఉండడం వల్లనే ప్రత్యేకంగా ఈ నష్టం జరిగిందని నష్టానికి కారణం ప్రభుత్వమే అని వారు అన్నారు. రిజర్వాయర్లు భూములు కోల్పోయిన ఇండ్లు కోల్పోయిన గిరిజనులు సహాయం అందకనీ భూ నిర్వాసితులు అక్కడే గ్రామంలోని నివాసం ఉ ంటున్నారని ఆ సహాయం ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేసి ఉంటే ఇంత నష్టం వారి గ్రామ గిరిజనులకు జరగకపోయేదని దీనికంత ప్రభుత్వమే బాధ్యత వహించి ప్రతి కుటుంబానికి నష్టానికి అంచన వేసి ఆర్థికంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్లపాడు తండా నుండి రాకపోకలు బంద్ కావడంతో గణపురం నుండి బక్క లింగాయపల్లి గ్రామం వరకు ఈ గ్రామాల ప్రజలు గత వారం రోజుల నుండి తిండితిప్పలు మంచినీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వము స్పందించి వెంటనే వారికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు శంకర్ నాయక్ మల్లేష్ సైదులు తండా గిరిజనులు మాజీ సర్పంచ్ జగన్ భాస్కరు ఈశ్వరు వెంకటేశు నరేష్ దేవుల లక్ష్మణ్ వాసులు తదితరులు ఉన్నారు

## ఫుడ్ పాయిజన్ విద్యార్థులకు
## మెరుగైన వైద్య సేవలు అందించాము: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్









**గద్వాల నవంబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ఇటిక్యాల మండలం ధర్మవరం బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంలో శుక్రవారం రాత్రి భోజనం చేసి అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించినట్లు, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు. గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను శనివారం ఉదయం కలెక్టర్ పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులతో మాట్లాడి, చికిత్స అనంతరం వసతి గృహానికి వెళ్లవచ్చు అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం జరుగుతుందని వారి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. వసతి గృహంలో మొత్తం 140 మంది విద్యార్థులకు గాను శుక్రవారం 110 మంది విద్యార్థులు ఉ న్నట్లు తెలిపారు. రాత్రి క్యాబేజీ, క్యాలీఫ్లవర్ మొదటిసారి కలిపి వండడంతో ఈ ఆహారం పడని 54 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు చెప్పారు. విషయం తెలిసిన వెంటనే అంబులెన్స్‌ను పంపించి విద్యార్థులను గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించినట్లు పేర్కొన్నారు. తమ అధికార యంత్రాంగం రాత్రంతా ఆసుపత్రిలోనే ఉండి ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించినట్లు తెలిపారు. తాను కూడా ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి, విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించినట్లు చెప్పారు. చికిత్స అనంతరం 32 మంది విద్యార్థులు బాగుండడంతో ఉదయం వారిని డిశ్చార్జి చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన 22 మంది విద్యార్థులను కూడా వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి మధ్యాహ్నం వరకు డిశ్చార్జి చేయడం జరుగుతుందన్నారు. ఫుడ్ పాయిజన్ కు బాయిలర్ ఎగ్ కూడా కారణమని ఆరోపణలు వస్తుండడంతో శాంపిల్స్ ఉంటే ఫుడ్ ఇన్స్పెక్టర్ కు పంపించి పరీక్షలు చేయిస్తామన్నారు. ఈ సంఘటనపై సమగ్రంగా విచారణ జరిపించి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలితే బాధ్యులైన వారిని సస్పెండ్ చేస్తామన్నారు. నెల క్రితం తాను ఈ వసతి గృహాన్ని సందర్శించానని, వారానికి కనీసం మూడు విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ సమస్యలు ఉంటే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆయా వసతి గృహాల్లో ఇప్పటికే ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేసి అందులోని సభ్యులు వండిన భోజనం తిన్నాకే, మిగతా విద్యార్థులకు వడ్డించడం జరుగుతుందన్నారు. కూరగాయలు, సరకుల నాణ్యతను ఫుడ్ కమిటీ సభ్యులు తనిఖీ చేస్తారని, నాణ్యత లేనివి సరఫరా చేసే గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, స్థానిక తహసిల్దార్లు సైతం నెలలో రెండు రోజులు సంబంధిత వసతి గృహాలను సందర్శిస్తారన్నారు. ఇకనుంచి వారానికోసారి సందర్శించేలా ఆదేశాలు జారీ చేస్తామని, అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఇందిర, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్ తదితరులున్నారు.

## మఖ్తల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో హుతాత్మ దివస్

- హుతాత్మ దివస్ సందర్భంగా డిగ్రీ విద్యార్థులకు రక్త పరీక్షల
- రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి: అతిథి డాక్టర్ మణికంఠ గౌడ్





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నందు హుతాత్మ దివస్ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసిన డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ నేడు భారతదేశంలో మరొక పెద్ద సమస్య వచ్చింది అది యువకులను నిర్వర్యం చేయడానికి ఈ దేశం యొక్క ఉ న్నతి, అస్తిత్వాన్ని నాశనం చేయడానికి యువతను చెడు అలవాట్లకు చేసి వారి నషా (డ్రగ్స్) అని అలవాటు చేస్తున్నారు. యువతకు నషా అలవాటు చేసి వారిని ఎటువంటిపనులు కూడా చేయనియకుండా వారిని బలహీనంగా పిరికి వాడిగా చేస్తున్నారు, కాబట్టి కాలేజీలు, స్కూల్లో, హాస్టల్లో, కోచింగ్ సెంటర్లలో, యువత నషా కు బలి కాకుండా వారిని జాగ్రత్తలు చేస్తూ మత్తు పదార్థాలకు వ్యసనం కాకూడదని విద్యార్థులకు సూచించారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్నా శివకుమార్, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ శ్రావణ్, సహ సంయోజక్ భీమేష్ మాట్లాడుతూ రక్త పరీక్షలు గురించి చేసే ఒక ప్రయోగశాల విశ్లేషణ రక్త నమూనాని సిర లేదా వేలి కొన నుండి సేకరిస్తారు. ఆ తర్వాత ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలు, ప్లేట్‌లెట్లు, గ్లూకోజ్, కొలెస్ట్రాల్ వంటి అనేక అంశాలను పరిశీలిస్తారు. అవయవాల పనితీరు, వ్యాధి నిర్ధారణ, చికిత్స ప్రభావం వంటి వాటిని తెలుసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. నషా ముక్తా యువ వికాస్ భారత్ మత్తు వదలండి వెలుగు వైపు అడుగు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు విశ్వహిందూ పరిషత్, జిల్లా ఉప అధ్యక్షులు రాములు, ఉట్కూరు ప్రకండ అధ్యక్షులు భీమ్రాజ్, బజరంగ్ దళ్ ప్రప్రఖండ సంయోజక్ రాహుల్, మూర్తి, నవీన్, శ్రీను, శివ, శ్రీను, శంకర్, నవీన్, శ్రీను, ధరణి ల్యాబ్ వాళ్ళు రక్త పరీక్షలు నిర్వహించారు.

## విద్యార్థులకు అందించే భోజనంలో పోషక విలువలు,
## రుచి, తాజాదనం ఉండేలా చూడాలి: జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు







**గద్వాల నవంబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సమయానికి పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.నర్సింగ్ రావు అధికారులకు ఆదేశించారు. శనివారం ఎర్రవల్లి గురుకుల పాఠశాలలో ఆహార నాణ్యత, పరిశుభ్రత, పోషకాహార ప్రమాణాలపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భోజన పదార్థాల తయారీ విధానం, వంటగది పరిశుభ్రత, ఆహార నిల్వ పద్ధతులు, వంట సిబ్బంది వ్యక్తిగత హైజీన్, తాగునీటి శుద్ధి వ్యవస్థ, మరియు భోజనశాల శుభ్రతను పరిశీలించారు. వంటగది, డైనింగ్ హాల్ ప్రాంతాల్లో పరిశుభ్రత ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. నిల్వ గదుల్లో తగిన గాలి ప్రసరణ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వంట సిబ్బంది చేతులు శుభ్రంగా కడుక్కోవడం, గ్లోవ్స్ వాడడం వంటి అంశాలను పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే భోజనంలో పోషక విలువలు, రుచి, తాజాదనం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం, విద్యార్థుల వసతి గృహాలు, నీటి నిల్వ ట్యాంకులు, శానిటేషన్ సదుపాయాలను కూడా పరిశీలించి, అవసరమైన మార్పులు సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి వారి భోజన నాణ్యతపై అభిప్రాయాలు, వసతి సదుపాయాలు, తాగునీటి సదుపాయం, పాఠశాల వాతావరణం గురించి అడిగి తెలుసుకున్నారు. తదనంతరం అధికారులు, విద్యార్థులతో కలిసి విద్యార్థులకు అందించే భోజనం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, నాణ్యమైన భోజనం అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పరిశుభ్రత, పోషకాహారం, సమయపాలనలో ఎలాంటి రాజీ ఉ ండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి సిద్ధప్ప, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భద్రత పోలీసు బాధ్యత

- విద్యార్థుల్లో అవగాహన పెంపు దిశగా పోలీసుల చర్యలు



**మహబూబ్ నగర్ నవంబర్ 01 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు, మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గవర్నమెంట్ ఐటీఐ కాలేజ్ ఫర్ బాయ్స్ నందు ప్రజా భద్రత పోలీసు బాధ్యత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సభ్యులు, షి టీమ్, మరియు కళా బృందం పాల్గొన్నారు. విద్యార్థులకు మహిళా భద్రత, సైబర్ నేరాల నివారణ, చైల్డ్ ట్రాఫికింగ్, ఈవ్ టీజింగ్ మరియు మత్తు పదార్థాల ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమెన్ పి.ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాధ్యతాయుత పౌరుడిగా ఎదగడం సమాజ అభివృద్ధికి కీలకం. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, చట్టవిరుద్ధ చర్యలను గమనించినపుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులను ఆహ్వానించారు. కళా బృందం సభ్యులు సమాజంలో జరుగుతున్న వివిధ నేరాల అవగాహన కల్పించే సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులను ఆకట్టుకున్నారు.

# వరదపాలైన ఆరుదైన పురాతన వస్తువులు




**హనుమకొండ 01 నవంబర్ (ప్రజాజ్యోతి) :** 30 ఏళ్ళ నుండి సేకరించిన పురాతన వస్తువులు, కళాఖండాలు నీటిపాలు, వరదనీటిలో మునిగిన జానపద గిరిజన విజ్ఞానపీఠం విలువవైన చరిత్రను అర్థం చేసుకోవడానికి మరియు సంరక్షించడానికి, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు గతం గురించి లోతైన అధ్యయనం చేయడానికి ఉపయోగపడే వెలకట్టలేని అపురూపమైన పురాతన వస్తువులు, కళాఖండాలు వరదపాలైయ్యాయి. గత మూడు రోజుల క్రిందట వరంగల్ జిల్లాను ముంచ్చెత్తిన వరదలలో వరంగల్ హంటర్ రోడ్ ని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞానపీఠం వరదనీటిలో ముంపుకు గురైంది. పీఠం గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న మ్యూజియం మునిగిపోవడంతో 30ఏళ్ళ నుండి సేకరించిన పురాతన వస్తువులు, కళాఖండాలు నీటిపాలు కావడంతో వాటిని సేకరించిన సిబ్బంది ఆవేదన చెందారు. ఆరుదైన జానపదులు, గిరిజనులు ఉపయోగించిన పురాతనమైన చరిత్రక వస్తువులు, కళాఖండాలు, పూర్వకాలంలో ఉపయోగించిన లోహ, చెక్క సంబంధమైన వంటసామాను, ఇంటి సామాన్లు, పనిముట్లు, తదితర విలువైన వస్తువులు రెండు రోజులు నీటిలో ఉండటంతో పాడైపోయాయి.. 2023 జూన్, జూలైమాసలలో వచ్చిన అధిక వర్షాల వల్ల వచ్చిన వరదల కారణంగా పీఠంలోని మ్యూజియం మునిగిపోయింది.దీంతో నగం పైగా వస్తువులు తడిచి పాడయిపోవడం జరిగింది.. సిబ్బంది చోరవ తీసుకొని మిగిలినవి శుభ్రపరిచి భద్రపరచడం జరిగింది.తిరిగి మూడురోజుల క్రితం ముంపుకు గురికావడంతో పరిశోధకులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సంస్కృతి, సాంప్రదాయాలను గుర్తించడానికి, రక్షించడానికి, పరిశోధనలు నిర్వహించడానికి సేకరించిన వస్తువులు పాడయిపోవడం బాధకరమైన విషయంగా పీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న పేర్కొన్నారు. పీఠానికి కళాభరణంగా ఉండే మ్యూజియాన్ని తిరిగి పునరుద్ధరించ డానికి ప్రభుత్వం సహకరించాలని, తిరిగి పీఠానికి పూర్వవైభవం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# వరద నష్టంపై సర్వేను పూర్తి చేయాలి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01, (ప్రజా జ్యోతి) :** వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టంపై సర్వే త్వరగా పూర్తిచేసి ఆ నివేదికను త్వరగా అంద జేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శనివారం తీవ్ర వరద ప్రభావంతో హనుమకొండలోని సమ్మయ్య నగర్ పరిధి లోని కాలనీల్లో జరిగిన నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా కోసం సర్వే నిర్వహిస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వే తీరును కలెక్టర్ పరిశీలించి అధికారులు, బాధితులతో మాట్లాడారు. అదేవిధంగా అమరావతి నగర్‌లో దెబ్బ తిన్న రోడ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఇంటికి వెళ్లి నష్టం జరిగిన వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. నష్టపరిహారాన్ని అందించేందుకు ప్రాథ మిక అంచనా కోసం చేపట్టిన ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. నష్టపోయిన ఏ ఒక్క ఇల్లు కూడా విడిచి పెట్టొద్దని పేర్కొన్నారు. నీట మునిగిన ప్రాంతా ల్లోని ఇండ్లు, రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రా లలో పేరుకుపోయిన బురదను వెంటనే తొలగించాలని అగ్నిమాపక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించగా ఆరు అగ్నిమాపక యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దెబ్బతిన్న రోడ్లను సత్వరమే తాత్కాలిక మరమ్మతులు చేయించి రాకపోకలు సాగే విధంగా పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద ముంపు భారీ నుండి తప్పించేందుకు సమ్మయ్య నగర్, వివేక్ నగర్, అమరావతి నగర్, టీవీ టవర్ కాలనీలలో శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్స్ ఏర్పాటు కోసం అంచనా వేసి ప్రతిపాదనలు అందజేయాల న్నారు. ముంపు కాలనీలలో పారిశుద్ధ్య నిర్వహణను వేగవంతం చేయాలన్నారు. అక్కడ ఉన్న బాధిత కుటుంబాలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద నష్టం వల్ల కలిగిన వివరాల నివేదికను ప్రభుత్వానికి అందించి పరిహారం అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలి పారు. ఇంకా ఎక్కడైనా దెబ్బతిన్న రోడ్లను త్వరగా మరమ్మతు పనులు చేయించి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశిం చారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, సిఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఆర్ అండ్ బి డీఈలు ఉదయ్, గోపికృష్ణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

## - మార్కెట్ కమిటీ - చైర్మన్ లవుండియా మంజుల



**పాలకుర్తి నవంబర్ 01/ ప్రజాజ్యోతి :** మండలంలో ఎఫ్ఎస్సిఎస్ ఆధ్వర్యంలో వరి, మక్కా కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల, ఎఫ్ఎస్ సిఎస్ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యానారాయణ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని, ప్రభుత్వ లక్ష్యమని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు జర గాలన్నారు. రైతులను ఎవరైనా ఇబ్బంది పెట్టి అవినీతికి పాల్పడితే సహించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాల, తేమశాతం కొలిచే పరికరాలు, సక్రమంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, కార్పోతల వేలు, మార్కెట్ డైరెక్టర్ గోనె అశోక్ రెడ్డి గంగపురం స్వామి దేవరాయ వెంకన్న, ఎఫ్ఎస్సి ఎస్ సీ ఈ ఓ సత్య నారాయణ రెడ్డి, ఏఈఓ రాధిక, ఎఫ్ఎస్సిఎస్ డైరెక్టర్లు గంట రామయ్య, చింత వెంకన్న, గూడ రాఘవులు, ఎడవెల్లి పుష్పలత, కర్ణాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక భాస్కర్, ఎఫ్ఎస్సి ఎస్ సిబ్బంది, మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతన్నలకు కలెక్టర్ భరోసా

## యుద్ధప్రాతిపదికన పంట నష్టం సర్వే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం




**నెక్కొండ నవంబర్ 1 (ప్రజాజ్యోతి) :** భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో కలెక్టర్ సత్య శారద శనివారం విస్తృతంగా పర్యటించారు. వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న పంటపొలాలను, పూర్తిగా కూలిపోయిన గృహాలను, గోడలను ఆమె స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నష్టం అంచనా వేసి, బాధితులకు అండగా ఉంటామని హామీ ఇస్తూ, రైతులకు ధైర్యం చెప్పారు.

**పంట నష్టంపై సమీక్ష, ముమ్మర సర్వేకు ఆదేశం :** కలెక్టర్ ముందుగా మండలంలోని రెడ్లవాడ, పిట్టకాలు బొడు తండా, నాజీ తండా గ్రామాల్లో పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ కొమురయ్యతో పాటు పలువురు నాయకులు, రైతులు కలెక్టర్‌కు దెబ్బతిన్న పంటలను చూపించారు. అనంతరం, వెంకటాపురం, తోపనపల్లి గ్రామాల మధ్య తెగిపోయిన కల్వర్టులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కల్వర్టు గత సంవత్సరం కూడా ప్రమాదానికి గురైందని, ఆ సమయంలో కూడా తానూ అదే ప్రాంతాన్ని సందర్శించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. నష్టం అంచనాపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ పంట నష్టం సర్వేను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రెండు రోజుల్లోగా సర్వే ముగించి నివేదిక అందజేయాలని స్పష్టం చేశారు.

**కొనుగోలుకు ప్రభుత్వం హామీ :**

ఆందోళన వద్దు పంట కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో వర్షంతో తడిసి మునిగిపోయిన వరి పంట గురించి రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ భరోసా ఇచ్చారు. తడిసిన వరి పంటను సైతం ప్రభుత్వం బైల్ మిల్లుల ద్వారా కొనుగోలు చేయడానికి అనుమతించిందని ఆమె తెలిపారు.

**కూలిన ఇళ్లకు సర్వే :** అలాగే గ్రామాల్లో కూలిపోయిన గృహాలు, దెబ్బతిన్న ఇంటి గోడలపై వెంటనే రెవెన్యూ శాఖ సర్వే నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే నివేదిక ఆధారంగా నష్టపోయిన వారికి తగిన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో తహసిల్దార్ వేముల రాజకుమార్, ఎంపీడీవో యసం లావణ్య, ఎంపీడీవో కార్యాలయ సుపరింటెండెంట్ దయాకర్ తో పాటు జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. రైతన్నలకు అండగా ప్రభుత్వం ఉంటుందని, ఏ ఒక్కరూ అధైర్యపడొద్దని ఆమె కోరారు.

# పేరుక వేడు, గణేష్ గుంట తండాకు వెళ్లే రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం

## మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 1 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలము లో గత మూడు రోజుల క్రితం మొంథా తుఫాన్ బీభత్సానికి పెరికేడ్ గ్రామం నుండి గణేష్ కుంట తండాకు వెళ్లే మార్గం పూర్తిగా ధ్వంసం కావడంతోరాకపోకలు,ఇబ్బందికరంగా మారాయి . దీనితో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు స్పందించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి రాయపర్తి మండల పార్టీ నాయకులను తాత్కాలిక మరమ్మ తు పనులు చేపట్టాలని కోరడంతో శనివారం స్థానికులతో కలిసి,రోడ్డు మార్గాన్నిపరిశీలించి,జెసిబి,ట్రాక్టర్లతో రోడ్డు మరమ్మత్తు పనులు చేయించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డీ. ఈ సందర్భంగా ఆయన వెంట మండల **ముఖ్యనాయకులు :** రెంటాల గోవర్ధన్ రెడ్డి, మండల ఏస్సీ సేల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్ పెరికేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు తీగల సాయిలు, బండికుమార్, మునవత్ రవి, సేనాధిపతి, గణేష్ కుంట తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీను, రఘు, భాస్కర్ స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ గ్రామీణ ఉత్పత్తుల ప్రోత్సాహం

## - జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని, జిల్లా కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 1, (ప్రజాజ్యోతి) :** ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం మరియు చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున పబ్లిక్ గార్డెన్స్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళ వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు, నేటి మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవి అన్నారు. ఈ సంత ద్వారా స్థానిక రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు కూడా నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల వద్ద నుండే పొందగలరు అని తెలిపారు. తరువాత, ఎమ్మెల్యే, కలెక్టర్ సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారు ప్రదర్శించిన సేంద్రియ పంటలు, చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను అభినందించారు.

# అవినీతిని నిరోధించి దేశ ప్రగతిని కాపాడాలి




**దామెర, నవంబర్ 01 (ప్రజాజ్యోతి):** అవినీతిని నిరోధించి దేశ ప్రగతిని కాపాడా లని వరంగల్ వ్యవసాయ కళాశాల అసి స్టెంట్ ప్రొఫెసర్స్ తెలిపారు. శనివారం దామెర మండలంలోని పులుకుర్తి గ్రామంలో వరంగల్ వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ అనే పోగ్రామ్ కింద పులుకుర్తి దత్తత గ్రామంలో స్కూల్ పిల్లలకు మరియు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమము మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజుగారు, డాక్టర్ రాంబాబు గారు, డాక్టర్ శ్రీనివాస్ నాయక్, ఏఈవో రామకృష్ణ పాల్గొన్నారు. అవినీతి నిరోధించి దేశ ప్రగతిని కాపాడాలని అని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు తెలియచేశారు.

# మార్నింగ్ వాక్ ప్రచారంలో ఇనగాల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01, (ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా బ్రిగెడ్ సీతాడెల్ అపార్ట్మెంట్ కాలనిలో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, గణేష్, రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్ లతో కలిసి మార్నింగ్ వాక్ చేస్తూ ఓటర్స్ ని కలిసి కరపత్రాలు పంచుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓట్ వేసి గెలిపించాలని కోరారు.

# ఏ.కే తండాలో హలవత్ రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి నవంబరు 01, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఏ .కే తండా గ్రామంలో శనివారం బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు హలవత్ రమేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా,వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూటీఆర్ఎస్ పార్టీ ఒక మంచి నాయకున్ని కోల్పోయింది అన్నారు ఆయన మృతి ఆయన కుటుంబంతో పాటు పార్టీకి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి రెడ్డి పల్లి లక్క మారి కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## - అధ్యక్షుడిగా పొన్నాల అనిల్మ్మ ఉపాధ్యక్షుడిగా ముస్కు రఘు, కోశాధికారిగా పెంతల రవి ఏకగ్రీవ ఎన్నిక



**నెక్కొండ నవంబర్ 1(ప్రజా జ్యోతి) :** సాయి రెడ్డి పల్లి గ్రామంలోని లక్క మారి కాపు సంఘానికి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం రోజున సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని కుల బాంధవులందరూ సమావేశమై, సంఘం భవిష్యత్తు, అభివృద్ధి లక్ష్యాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో, సభ్యులందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, సంఘాన్ని సమర్థవంతంగా నడిపించగలిగే యువ, క్రియాశీలక నాయకులను ఎంపిక చేశారు. నూతన కార్యవర్గంలో కీలక పదవులు చేపట్టిన వారు అధ్యక్షులు పొన్నాల అనిల్ ఉపాధ్యక్షులు ముస్కు రఘు కోశాధికారి పెంతల రవి ఆడిటర్స్ మేడిద శ్రావణ్,కుమారస్వామి వీరురాబోయే కాలంలో సంఘం అభ్యున్నతి కోసం పాటుపడనున్నారు. నూతనంగా ఎన్నుకోబడ్డ కార్యవర్గానికి కుల బాంధవులంతా ఘనంగా అభినందనలు తెలియజేశారు. నూతన కార్యవర్గంలో ఆసంఘానికి సహకరించిన గౌరవ అధ్యక్షులు పెండ్లి యాకయ్య పెండ్లి జన్నయ్య మేడిద సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ నాయకులు యాకూబ్ జన్మదిన వేడుకలు



**రాయపర్తి, నవంబర్ 1 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లారాయపర్తి మండలం బీ ఆర్ ఎస్ మండల పార్టీ కార్యాలయంలో శనివారం బీఆర్ఎస్ మండల పార్టీ యూత్ నాయకులు ఎండీ యాకుబ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపి రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎండీ అక్బర్, రవి నాయక్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, జీవన్, చందు లక్ష్మన్, పిరని రవీందర్, గుండె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గూగులోత్ రాజేందర్ భౌతిక కాయానికి నివాళులర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్



**రాయపర్తి నవంబర్ 1 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,సూర్య తండా గ్రామానికి చెందిన గుగులోతు అచ్చ నాయక్-నీలిమ దంపతుల కుమారుడు గుగులోత్ రాజేందర్ ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం పై నుండి కింద పడి మరణించగా శనివారం పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంజీఎం ఆస్పత్రిలో ఉన్న భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించిన తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, మండల నాయకుడు ఎనగందుల మురళి,మాజీ ఉప సర్పంచ్ శ్రీను,కృష్ణా తండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ బాధిత కుటుంబానికి 4 వేల రూపాయల ఆర్థిక సహాయం

## - ఎస్ ఆర్ ఆర్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 1 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గిద్దె రేణుక భర్త యాకయ్య అనారోగ్యంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమాచారం మేరకు శనివారం వారిని ఆసుపత్రిలో కలిసి పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి బాధితులకి మెరుగైన వైద్యం అందించా లని కోరుతూ 4 వేల రూపాయల ఆర్థిక సహాయం ఎస్ ఆర్ ఆర్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో అందజేశారు. సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి టిఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మండల పార్టీ నాయకులు అశ్రఫ్ పాషా, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్, ల్యాదేళ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

**మునగాల నవంబర్ 01 (ప్రజా జ్యోతి):**
మునగాల మండల కేంద్రంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డినీ, మండల నాయకులను, అధికారులను ఒక ప్రకటన ద్వారా కోరారు. మండల కేంద్రంలోని యువత మరియు వృద్ధులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం చాలా



అవసరమని, అయితే ఇప్పటివరకు దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని. ప్రస్తుతం కొన్ని మారుమూల గ్రామాల్లో ఓపెన్ జిమ్‌లు ఉన్నప్పటికీ, మండల కేంద్రంలో లేకపోవడం ఆశ్చర్యకరం అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వ్యాయామం చేయడం వల్ల లభించే ప్రేరణ మరియు ఆనందం వంటి ప్రయోజనాలు, అలాగే సహజమైన గాలిలో వ్యాయామం చేసే అవకాశం వంటి అంశాలను పరిశీలించాలని, అధికారులు వెంటనే స్పందించి ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. తగిన స్థలాన్ని ఎంపిక చేసి ఓపెన్ జిమ్ త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి, మండల నాయకులు, అధికారులు ఈ విషయంలో చొరవ తీసుకొని ప్రజల ఆరోగ్యం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మునగాల, నవంబర్ 01 (ప్రజా జ్యోతి):**
మునగాల మండలం ఆకుపాముల గ్రామానికి చెందిన బుర్రి సైదమ్మ ఇల్లు కొద్ది కాలం క్రితం విద్యుత్ హార్ట్ సర్క్యూట్తో ఇంట్లో ఉన్నటువంటి



వస్తువులు కాలిపోవడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతుందని తెలుసుకున్న సైదమ్మతో చదువుకున్న (పదవ తరగతి (2005%-%2006) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునగాల) కు చెందిన పూర్వ విద్యార్థులు, ఆనాటి ఉపాధ్యాయులు అందరూ కలిసి సైదమ్మ కుటుంబానికి 55 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రేష్మ ,జేరిన ,పద్మ, లక్ష్మి ,నారగాని వీరబాబు, లక్ష్మయ్య, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గురువులకు, తన తోటి స్నేహితులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాజన్నగూడెంలో నూతన గణపతి విగ్రహా ఆవిష్కరణ

**నిడమానూరు, నవంబర్ 01(ప్రజాజ్యోతి):**
గ్రామశివారులోని మండలి బక్కయ్యదంపతులు ,అల్లుడు నల్లమోతు



శ్రీనివాస్ రాధ దంపతులు కలిసి నూతన గుడిని నిర్మించి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి శనివారం గ్రామ ఆలయ పూజారులు మోహన్ శర్మ, శ్రీనివాస్ శర్మలు కలిసి నూతన గణపతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నూతన గణపతి విగ్రహా ఆవిష్కరణ చేపట్టారు.విగ్రహా ఆవిష్కరణ అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య,మాజీ సర్పంచ్ మండలి సునితా రవికుమార్ , మండలి చిన్న లింగయ్య,మండలి నాగేందర్, విజయ్, వినోద్, రామకృష్ణ, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట మండలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జండావిష్కరణలు

రాజాపేట, నవంబరు 1 (ప్రజా జ్యోతి )
రాజపేట మండలంలో అన్ని గ్రామాలలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటియుసి 106వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఏఐటిసి జండా విష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటిసి మండల కార్యదర్శి మూలపోచయ్య సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగురు లింగం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాగుపట వెంకటయ్య,సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, నంద మల్లేశం, కట్ట మల్లేశం, పుట్ట గణేష్, ఆకుల బాల నరసయ్య, పండుగ పెద్దలు, దయ్యాల సిద్దులు, ఎర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప మనసు చాటుకున్న వెంపటి గ్రామ యువకులు

**మృతుడి కుటుంబ సభ్యులకు రూ.30,000 రూపాయలు, క్వింట బియ్యం అందజేత**

**కుటుంబ సభ్యులకు పరామర్శ, చిన్నారులకు అండగా ఉంటామని భరోసా**

**మానవత్వంతో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న వెంపటి గ్రామ యువకులు**

**తుంగతుర్తి, అక్టోబర్ 26,(ప్రజా జ్యోతి):**
మృతుడు వారితో కలిసి చదువుకోలేదు..కనీసం వారికి పరిచయం కూడా లేదు.. అయినా కూడా అతను మృతి చెందడంతో అనాథలుగా మిగిలిన అతని బిడ్డలకు అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన బొజ్జ మహేష్ తీవ్ర అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి



చెందాడు. గతంలో అతని భార్య కూడా అనారోగ్యంతో మృతి చెందింది.నిరుపేద కుటుంబానికి చెందిన వారికి "రెక్కాడితే గాని డొక్కాడని" దీనస్థితిలో ఉన్న కుటుంబం వారిది. దానికి తోడు ఇద్దరు చిన్నారులు. తల్లిదండ్రులు మృతి చెందడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ బిడ్డల దీనగాథను యువతకు విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేసి ప్రతి ఒక్కరూ ఆర్థిక సహాయాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే మానవత్వంతో స్పందించిన గ్రామ యువత అందరూ ఏకతాటిగా, ఐక్యమత్యం తో రూ.20000 వేలు అందించడంతోపాటు 2006-7 పదవ తరగతి బ్యాచ్ యువకులు రూ .10000 వేల నగదు పోగు చేయగా కాలనీవాసులు క్వింట సన్న బియ్యం జమ చేసి శనివారం యువకులు, పెద్దలు కలిసి మృతుడి కుమారుడు కూతురు కు మొత్తం రూ.30000 వేల రూపాయలను మృతుడి పిల్లలకు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నందుకు మృతుడి తల్లిదండ్రులు కన్నీరు, మున్నీరై



యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఏ ఆపద వచ్చిన వెంటనే స్పందించి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు గ్రామ యువతకు, పెద్దలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో కూరపాటి సోమేష్, కొండగట్టుకుల పరుశురాం, పుల్లూరు వెంకన్న, గుండ గాని శ్రీను, వెలమ మోహన్, నోముల మధుకర్, అబ్బ గాని మహేష్, కొండగడుపుల నాగయ్య, తప్పెట్ల ఎల్లయ్య,కొండగడుపుల వీరస్వామి, కొండగడుపుల ముత్తయ్య, రామచంద్రు, నాగయ్య, రాజయ్య,సుధాకర్,రాపాక అభినవ్, పుల్లూరు యాకమల్లు, తదితరులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పేదలకు వరం

**కోదాడ టౌన్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి):**
పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదలకు



నిజమైన వరమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతి పేద యువతి వివాహానికి అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతీ దరఖాస్తుదారునికి నిర్బంధంగా సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రభుత్వం పేదల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కట్టుబడి ఉంది. ప్రతి అర్హురాలికి ఆర్థిక సాయం అందేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఎవరూ న్యాయం కోల్పోకుండా చూసుకుంటాం" అని తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 181 మంది లబ్ధిదారులకు రూ.18,12,996 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఏ రమాదేవి, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, కోదాడ మండల ఉపాధ్యక్షుడు ఎర్ల సీతారామరెడ్డి, ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి, పాలకి సురేష్, తొండపు సతీష్, నల్లపాటి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పులి సులోచన రావు, బానోతు అంబేద్కర్, ఎడవల్లి బ్రాలెడ్డి, ఎర్ల నారపరెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతం చిలుకూరు లో కార్పొరేట్ స్థాయి వైద్య శాల ఏర్పాటు అభినందనీయం

**చిలుకూరు, నవంబర్ 01(ప్రజాజ్యోతి):**
గ్రామీణ ప్రాంతం చిలుకూరు లో కార్పొరేట్ స్థాయి వైద్య శాల ఏర్పాటు అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శని



వారం చిలుకూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన యశోద ట్రస్ట్ హాస్పిటల్ ను ప్రారంభించి మాట్లాడారు.వైద్యులు పూర్తి వ్యాపార ధోరణి తో కాకుండా సేవ దృక్పదం తో సేవలు అందించాలన్నారు.నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల్లో వైద్య శాల పేరు గడించాలి అన్నారు.పేదలకు అందుబాటు లో ఉండే వైద్య శాల లకు ప్రభుత్వం పక్షాన సహకారాలు అందిస్తున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు వైద్య శాల సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శాల నిర్వాహకులు మాట్లాడుతూ వైద్య శాల లో జనరల్ వ్యాధుల, యాక్సిడెంట్ కేసులు, చిన్న పిల్లల, గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ, మహిళల కు ప్రసూతి, దీర్ఘ కాలిక వ్యాధులు బీపీ షుగర్, తో పాటు చర్మ వ్యాధుల చికిత్స, అన్ని రకాల అధునాతన సదుపాయాలతో ల్యాబ్ సదుపాయాలు ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యశోద ట్రస్ట్ హాస్పటల్ యజమానం కాసాని దశరథ యశోద గ్రామ శాఖ అధ్యక్షులు సోందుమియా కొడారు బాబు



కడియాల వెంకటేశ్వర్లు వట్టి కోటి నాగయ్య గరినే శేషగిరిరావు వట్టికూటి వెంకటేశ్వర్లు అశోక్ ఉపేందర్ సురేష్ రావిలాల ఉత్తేజ్ మంగయ్య శ్రీనివాసరావు నాగేశ్వరరావు బండి కాశయ్య బంధుమిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కు పెన్షనర్లు తరలిరావాలి

## సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం

**కోదాడ టౌన్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి):**
రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిల చెల్లింపులో జాప్యంపై నిరసిస్తూ ఈ నెల 7న చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. సీతారామయ్య పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా శనివారం కోదాడ సంఘ భవనంలో ధర్నాకు సంబంధించిన గోడ పత్రికను విశ్రాంత ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. గత 19 నెలలుగా బకాయిలు చెల్లించకపోవడం వల్ల పలువురు పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యానికి గురై మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ప్రతి నెలా 700 కోట్లు విడుదల చేయాలని, అలాగే పీఆర్సీ రిపోర్టులను తెప్పించుకొని అమలు చేయాలని, అన్ని ఆసుపత్రులలో ఆరోగ్య కార్డు చలామణి అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలో నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనిట్ కార్యదర్శి పందిరి రఘు, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, ఉపాధ్యక్షులు యజ్ ధాని, ఆర్గనైజింగ్ సెక్రటరీ హాజీ నాయక్, బాలేమియా తదితర పెన్షనర్లు పాల్గొన్నారు.



# కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం

**కోదాడ టౌన్,నవంబర్ 01 ( ప్రజా జ్యోతి):**
కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములు చేసే పూజలు అన్నదానాలు పుణ్య కార్యాలని మహా లక్ష్మయ్య గురు స్వామి అన్నారు కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు స్వామి నివాసంలో శనివారం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అన్నదాత మాట్లాడుతూ అయ్యప్ప మాలదారులు 41 రోజు ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దీక్షలు చేపడతారని



స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయటం ఎంతో సంతోషంగా ఉంటుందని అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు గురు స్వామి మహా లక్ష్మయ్య గణపతికి అయ్యప్ప స్వామికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు స్వాములకు సద్ది అనంతరం రావెళ్ల కృష్ణారావు మాలతి తాళ్లూరి నరసింహారావు సరిత దంపతులచే స్వాములకు పండ్లు ప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో గురు స్వాములు మల్లెల రామయ్య చలిగంటి లక్ష్మణ్ బద్రి బాధే రాము మరికంటి లక్ష్మణ్ బండి శ్రీనివాస్ గౌడ్ కన్నె స్వాములు వీటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు సామాగ్రి సరసమైన ధరలకే ఇవ్వాలి

**వలిగొండ నవంబర్ 01(ప్రజాజ్యోతి ప్రతినిధి)**
ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వాడే సామాగ్రిని సరసమైన ధరలకే విక్రయించాలని స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి అన్నారు.శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో



జిల్లా కలక్టర్ హనుమంత రావు ఆదేశాల మేరకు ఇండ్ల నిర్మాణానికి ఉపయోగపడే సామాగ్రి సరఫరా చేసే యజమానులతో. భవన నిర్మాణ కార్మికులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణానికి ఉపయోగించే సామాగ్రి అధిక ధరలకు విక్రయించకుండా తక్కువ ధరలకు సరఫరా చేయాలని అన్నారు.ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఇసుక రవాణా తక్కువ ధరకు సరఫరా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ, ఏ.ఈ. కిరణ్,పోలీస్ అధికారి పురుషోత్తం, దుకాణాల యజమానులు, ఇటుక బట్టి యజమానులు, భవన నిర్మాణ కార్మికులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట పొట్టి మర్రి అరుణాచల వైన్స్ పక్కన పర్మిట్ రూం

**రాజాపేట, నవంబర్ 1, (ప్రజా జ్యోతి)**
రాజపేట మండలంలోని పొట్టిమర్రి వైన్స్ యాజమాన్యం నిబంధనలు తుంగలో తొక్కుతూ ఎక్సైజ్ అధికారుల పూర్తి అండతో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ధనార్జన ధ్యేయంగా కొనసాగుతున్నారు. పక్కన వున్న పర్మిట్ రూంలు పేరుకే కానీ బార్ల తలపిస్తున్నాయి. రఘునాథ్ పూర్ పరిధిలోని పొట్టిమర్రి చౌరస్తా వద్ద ఉన్న అరుణాచల వైన్స్ పక్కనే ఏర్పాటుచేసిన పర్మిట్ రూం నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారు. విశాలమైన ఆవరణలో కుర్చీలు, టేబులు ఏర్పాటుతోపాటు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రత్యేకమైన పొయ్యిలను ఏర్పాటు చేసి ఇష్టం వచ్చిన ఆహారాన్ని తయారు చేస్తూ మందుబాబుల జేబుకు మరింత చిల్లులు పెడుతున్నారు. మందు బాబులు రోడ్లపై వాహనాలు నిలిపి గంటల తరబడి పర్మిట్ రూంలో కూర్చోవడంతో రోడ్డున వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అదేవిధంగా వైన్స్ చుట్టూ దాబాలలో సైతం మందు బాబులకు అడ్డగా మారింది. విచ్చలవిడిగా సెట్టింగులు కొనసాగుతున్న ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో పట్టించుకోని పాపాన పోవడం లేదని మండల ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత ఎక్సైజ్ అధికారిని వివరణ కోరే ప్రయత్నం చేయగా స్పందించలేదు

# మిట్టాపూర్ శివారులో మహిళ దారుణ హత్య

– తల, కుడి చేయి మణికట్టు వరకు లేకుండా కనిపించిన మృతదేహం
– సంఘటన స్థలాన్ని పరిశీలించి 10 స్పెషల్ టీమ్‌లను రంగంలోకీ దించిన పోలీస్ కమీషనర్



నిజామాబాద్ రూరల్: నవంబర్, 1 (ప్రజా జ్యోతి) నవీపేట్ మండలం లోని మిట్టపూర్ శివారులో గుర్తు తెలియని మహిళా హత్య. మహిళ హత్యకు సంబంధించిన వివరాలను పోలీస్ కమిషనర్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. వివరాల్లోకి వెళితే హత్య చేయబడ్డ మహిళా సుమారు 20–40 సం. మధ్య ఉంటుందని, జరిగిన సంఘటన స్థలాని నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డాగ్ స్కార్డ్ , క్లూస్ టీమ్ వారు ఆధారాలు సేకరించారు. 10 స్పెషల్ టీమ్స్ ఫార్మ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసిపి శ్రీ రాజా వెంకటరెడ్డి , నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ , నవీపేట ఎస్సై సిహెచ్. తిరుపతి తదితరులు పాల్గొనడం జరిగింది.

## కలెక్టర్, సీపీలతో భేటీ
# అయిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

– బాధిత కానిస్టేబుల్ కుటుంబానికి పరామర్శ



నిజాంబాద్ రూరల్: నవంబర్, 1 (ప్రజా జ్యోతి) రాష్ట్ర షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర అధికారులతో భేట్టీ అయ్యారు. పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఐ.డీ.ఓ.సీకి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అంతకుముందు ఆయన బాధిత సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమోద్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విధి నిర్వహణ సందర్భంగా కానిస్టేబుల్ హత్యకు గురి కావడం ఎంతో బాధ కలిగించిందని, బాధిత కుటుంబానికి కమిషన్ అండగా నిలుస్తుందని, పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చూస్తామని భరోసా కల్పించారు. చైర్మన్ వెంట ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, అభివృద్ధి శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సదాశివనగర్ నవంబర్ 1 (ప్రజాజ్యోతి) మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉత్తునూర్ సొసైటీ చైర్మన్ కాట్మండి ప్రభాకర్ రావు అన్నారు. శనివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. రైతులు పండించిన మక్కలను కొనుగోలు కేంద్రాలలోని విక్రయించాలని దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాలకు 2400 రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ పీర్ సింగ్, సొసైటీ సీఈవో నయీమ్, మాజీ ఎంపీటీసీ రామచందర్ రావు, డైరెక్టర్లు, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం పరిశీలన ఏఈఓ రాకేష్






రామారెడ్డి నవంబర్ 01 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో ప్రారంభమైన కొనుగోలు కేంద్రాలను శనివారం ఏఈఓ రాకేష్ పర్యవేక్షించారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. తెచ్చిన ధాన్యాన్ని వర్షాలకు తడవకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు తేమ శాతం ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,సన్నరకం దాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించారు. వాతావరణ దృశ్య రైతులు పాలిథిన్ కవర్లను కప్పి ధాన్యాన్ని భద్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేయడం జరిగింది.

# బలవర్ధక అన్నం పంపిణీ కార్యక్రమం



సదాశివనగర్ నవంబర్ 1 (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వ పోషకాహార, ప్రజారోగ్య కార్యక్రమంలో భాగంగా ఫోర్టిఫైడ్ రైస్ (బలవర్ధక అన్నం) ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో సాధారణ బియ్యంలో ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్ %దీ%12 వంటి సూక్ష్మ పోషకాలు కలిపిన బలవర్ధక అన్నం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రతతో పాటు ఆరోగ్య రక్షణను కూడా అందించడమే ముఖ్య ఉద్దేశ్యం. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు, మరియు విద్యార్థులలో రక్తహీనత (%ూఅవఎఋ%) తగ్గించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుంది. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ మహ్మద్ ఇర్షాదుద్దిన్, పిఏసియస్ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, సీనియర్ నాయకులు బొలిపెల్లి మహేందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆకుల సిద్దిరాములు, ఆకుల గంగరాజం, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నితిన్ గౌడ్, సాగర్ రెడ్డి, చెరుకు ప్రసాద్, లింబాయల శ్రీనివాస్ రెడ్డి, శేకెల్లి మహేందర్, ఆకుల బాలయ్య, తిరుపతి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావును
# పరామర్శించిన మాజీ జడ్పీటీసీ



నాగిరెడ్డి పేట్,నవంబర్01(ప్రజాజ్యోతి): మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మృతి మరణించడంతో నాగిరెడ్డిపేట్ మాజీ జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్ రెడ్డి శనివారం హైదరాబాద్ లోని వారి స్వగృహానికి వెళ్లి సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరీష్ రావు తోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# కళలే సమాజాన్ని తీవ్ర ప్రభావితం చేస్తాయి

– ప్రొఫెసర్ ఎం యాదగిరి రిజిస్ట్రార్





నిజామాబాద్ రూరల్: నవంబర్, 1 (ప్రజా జ్యోతి) డిచ్పల్లి తెలంగాణ విశ్వవిద్యాలయంలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ సెమినార్ హాల్లో శనివారం వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ లక్ష్మణ చక్రవర్తి అధ్యక్షతన, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు పల్లె నర్సింహ ఆధ్వర్యంలో బస్సు యాత్రలో భాగంగా కళాకారులు ఎంజాయ్ పేరుతో గంజాయి కళాజాత విద్యార్థులను చైతన్యపరిచినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ యాదగిరి మాట్లాడుతూ.. కళలు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయన్నారు. కళాకారులు తమ కళారూపాల ద్వారా చైతన్యవంతంగా ప్రజల హృదయాలను తట్టి లేపుతారన్నారు. విద్యార్థులు నేడు మితిమీరిన సాంకేతికత పరిజ్ఞానం పేరుతో సోషల్ మిడియా ప్రభావం వలన సమాజం తిరోగమనానికి దారి తీస్తుందన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో సమాజంలో నిర్మాణాత్మక మార్పుకు కృషి చేయాలన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ కే వినోద్ మాట్లాడుతూ.. యువత సులభంగా డబ్బు సంపాదించే మార్గంలో సైబర్ నేరాలు పెరిగాయి అన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ షరీఫ్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం ఒకసారి ప్రారంభమైతే తనని బానిసగా మార్చుకుంటుందన్నారు. యువత ఈ మధ్యకాలంలో ఎంజాయ్ పేరుతో గంజాయిని సేవిస్తున్నారని ఆందోళన తెలిపాడు. అనంతరం కళాకారుల బృందం ఆట పాటల ద్వారా, విచిత్ర ప్రదర్శనల ద్వారా, నాటికల ద్వారా గంజాయి వలన నష్టాలను సజీవంగా కళ్ళకు కట్టినట్లు అవగాహన పరిచి విద్యార్థులను చైతన్యపరిచినారు. కార్యక్రమంలో పల్లె నరసింహ గంజాయి పేరుతో ఎంజాయ్ అనే పాట ప్రేక్షకుల హృదయాలను కలిచివేసింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొ. కే. అపర్ణ తెలంగాణ ప్రజానాట్యమండలి అధ్యక్షులు శ్రీనివాస్, పిఆర్ఓ డా. ఏ. పున్నయ్య, శ్రీధర్ బట్టు, రఘురాం రఘురాం, రెహమాన్, సంజీవ్ ల తో పాటుగా విశ్వవిద్యాలయ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థినే విద్యార్థులు పాల్గొన్నారు.

# నవంబర్ 15న స్పెషల్ లోక్ అదాలత్

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మీ, సిపి సాయి చైతన్య వెల్లడి





నిజామాబాద్ రూరల్: నవంబర్, 1 (ప్రజా జ్యోతి) ప్రజల విస్తృత ప్రయోజనాలకు పెద్దపీఠ వేస్తు నవంబర్ 15 న కోర్టు ప్రాంగణాలలో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ జి. వి. ఎన్ భారత లక్ష్మి తెలిపారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని తన చాంబర్లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు లతో కలిసి విలేఖరులతో మాట్లాడారు.రాజీపడదగిన 1328 క్రిమినల్ కేసులను గుర్తించామని, వాటిని లోక్ అదాలత్ బెంచ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విబేధాలు వచ్చినప్పుడు సర్దుకుని రాజీ మార్గంలో వెళ్లడమే ఉత్తమమని పేర్కొన్నారు. ఆర్మూర్ , బోధన్ కోర్టు ప్రాంగణాలతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక లోక్ అదాలత్ జరుగుతుందని ఆమె వివరించారు. లోక్ అదాలత్ వైపు వెళ్లే మార్గానికి కక్షిదారులను ప్రోత్సహించాలని పౌర సమాజానికి జిల్లా జడ్జి విజ్ఞప్తి చేశారు. మనిషి సంఘజీవి అని సమాజంలో అందరితో కలిసి శాంతియుతంగా జీవించే సమయాలలో సమస్యల విషవలయంలో చిక్కుకోరాదని ఆమె అన్నారు. శాంతియుత సహజీవనమే ప్రజల జీవన విధానంగా మారాలని ఆమె సూచించారు. ప్రజల న్యాయపరమైన వివాదాలు, త్వరితగతిన రాజీపద్ధతి విధానంలో పరిష్కరించుకోవడానికి న్యాయసేవల చట్టం అత్యుత్తమని జిల్లా జడ్జి భారత లక్ష్మీ తెలియజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, మాట్లాడుతూ.. స్పెషల్ లోక్ అదాలత్ కు పోలీసు శాఖ సంపూర్ణ మద్దతునిస్తు, విజయవంతానికి కృషి చేస్తుందని తెలిపారు. చిన్న చిన్న క్రిమినల్ కేసులు, క్షణిక ఆవేశంలో చేసిన రాజీ పడదగిన కేసులు స్పెషల్ లోక్ అదాలత్ పరిష్కరించుకోవాలనిఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ మానస పుత్రిక " స్పెషల్ లోక్ అదాలత్ " అని ఆయన అభివర్ణించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మి గారితో కలిసి, సమన్వయము చేసుకుంటు ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతానికి ప్రత్యేక కార్యాచరణతో కలిసి నడుస్తున్నామని ఆయన అన్నారు. అందరి దారులు ప్రత్యేక లోక్ అదాలత్ వైపు కదలాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అకాక్షించారు. తదుపరి న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. న్యాయవాదులను , న్యాయమూర్థులను , పోలీసు అధికారులను సమన్వయం చేసుకుంటు న్యాయ వివాదాలను న్యాయార్థుల అభీష్టం మేరకు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## ఎంబీబీఎస్ సీటు
# సాధించిన గిరిజన బిడ్డ



నిజామాబాద్ రూరల్: నవంబర్, 1 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం చీమన్ పల్లి రెడ్యా నాయక్ తాండ నుండి డాక్టర్ సీటు సంపాదించిన గిరిజన బిడ్డ మాలావత్ వినయ్ నాయక్ కు తాండవాసులు అభినందనలు తెలిపారు. రెడ్యానాయక్ తాండలో మాలావత్ బలరాం కళావతి దంపతులకు జన్మించిన వినయ్ నాయక్ కష్టపడి చదివి ఎంబీబీఎస్ లో సీటు సాధించడం ఎంతో గర్వకారణం మొదటిసారిగా తాండ నుండి సీటు సంపాదించినందుకు వినయ్ నాయక్ గ్రామ ప్రజలు తాండవాసులు అభినందనలు తెలిపారు.

## లోకల్ బాడి అదనపు కలెక్టర్
# (ఏ సిఎల్బి) ఇంచార్జిగా మదన్ మోహన్



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 1. (ప్రజాజ్యోతి) జిల్లా రెవెన్యూ అధికారి గా విధులు నిర్వహిస్తున్న మదన్ మోహన్ కు ఇంచార్జి లోకల్ బాడి అదనపు కలెక్టర్ గా బాధ్యతలు అప్పగించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ . ఈ సందర్భంగా మదన్ మోహన్ అదనపు కలెక్టర్ లోకక్ బాడి బాధ్యతలను శనివారం స్వీకరించినందున జిల్లా కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క ను అందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి నిర్మాణ పనుల్లో ఎలాంటి లోటుపాట్ల కు తావులేకుండా వంద శాతం పనులు జరగేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.

# అంగన్వాడీలో విష జ్వరాలపై అవగాహన





ఇందల వాయి నవంబర్01 ( ప్రజా జ్యోతి న్యూస్ ): అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు విష జ్వరాల రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అంగన్వాడీ టీచర్ శారద పేర్కొన్నారు. శనివారం ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో అంగన్వాడి సెంటర్లో పిల్లలకు, తల్లి తండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లల బరువు, ఎత్తు కొలతలు చూసి ఆరోగ్య పరిస్థితి పై పలు సూచనలు చేశారు. విష జ్వరాలు రాకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నామని , పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడి సెంటర్లో వారానికి రెండుసార్లు గుడ్లు, పాలు పౌష్టికాహారం సెంటర్లో అందిస్తున్నామని అన్నారు. పిల్లలను సరైన టైంలో సెంటర్లో వదిలి పెట్టాలని ఆమె తల్లి తండ్రులకు సూచించారు.. బాలింతలు తీసుకొనే జాగ్రత్తలు ఆకుకూరలు గుడ్లు, పాలు లాంటి ఆహారాలు తీసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శారద, ఆశ వర్కర్ జ్యోతి , బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్‌కు
# తరలినా ఏంఆర్‌పిఎస్ నాయకులు



ఇందల్వాయి, నవంబర్ 1,( ప్రజా జ్యోతి న్యూస్): పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు ఇందల్వాయి మండల కేంద్రంలోని పలు గ్రామాల ఏం ఆర్ పి ఎస్ నాయకులు ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద అధిక సంఖ్యలో పాల్గొని దళితుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకోవాలనే సంకల్పంతో అధిక సంఖ్యలో శనివారం బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఇందల్వాయి మండల ఇంచార్జ సంగం కృష్ణయ్య మాట్లాడుతూ.. సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి సి జె ఐ జస్టిస్ గవాయిలి గారి మీద జరిగిన దాడి సమస్త దళిత జాతి మీద భారత రాజ్యాంగం మీద జరిగిన దాడి అని కండించారు. ఈ అగ్ర కుల దూరహంకార వ్యక్తులు కొందరు దళితులు అట్టడుగు వర్గాల ప్రజలు ఉన్నత స్థాయిలో ఉంటే ఓర్చుకోవడం లేదు ఇటువంటి వారికీ సరైన గుణపాఠం చెప్పాల్సినా అవసరం ఉందని దానిలో భాగంగానే నేడు హైదరాబాద్ లో ర్యాలీ తో నిరసన తెలుపడానికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుండి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు వెళుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గందమాల నాగభూషణం మాదిగ, ఎమ్మార్పీఎస్ ధర్పల్లి మండలం ఇంచార్జ్‌లి%ూఔ % నక్క రాజేందర్ మాదిగ, డిచ్ పల్లి ఇంచార్జ్ డప్పు నర్సయ్య మాదిగ, సిరికొండ మండలం అధ్యక్షులు మొట్టల దీపక్ మాదిగ,జిల్లా సీనియర్ నాయకులు యాదసి శ్రీ రాములు, తదితరులు బయలుదేరారు.

# సేవా సమయాలు ఖచ్చితంగా పాటించాలి

– పిహెచ్‌సిని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్





**సిద్ధిపేట రూరల్ , నవంబర్ 01, (ప్రజాజ్యోతి ) :**ప్రజలకు ఓపికగా, నిబద్ధతతో వైద్యం అందించాలని , విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె.హైమావతి హెచ్చరించారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఆసుపత్రిలో శిక్షణ పొందుతున్న నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. కళాశాలలు నిర్దేశించిన అకడమిక్ మూల్యాంకన ప్రకారం శిక్షణ పొందాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా నేర్చుకోవాలని సూచించారు.అనంతరం కలెక్టర్ హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్‌లను పరిశీలించి, ఫీల్డ్ ఆఫీసర్లు ప్రతిరోజూ అటెండెన్స్ నమోదు చేసిన తరువాతే ఫీల్డ్‌కి వెళ్ళాలని మెడికల్ ఆఫీసర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది లేదా మౌలిక వసతుల లోపం ఉంటే వెంటనే డీఎంఅండ్‌హెచ్‌ఓని సంప్రదించాలని సూచించారు .

# రైతులు ధాన్యం ఆరబెట్టుకుని తేవాలి

– కొనుగోలు కేంద్రం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

– మిల్లర్ ట్యాగింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలి – జిల్లా కలెక్టర్ హైమావతి





**సిద్దిపేట అర్బన్ నవంబర్ 1 (ప్రజాజ్యోతి )** రైతులు ధాన్యాన్ని తమ పొలాల వద్దనే ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడం మంచిదని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమావతి అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు 3 లారీలలో 1106 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని శ్రీ బాలాజీ ఇండస్ట్రీ గాడిచర్ల పల్లి కి పంపించామని మిల్లర్ ట్యాగింగ్ చేసుకుని జెనరేట్ చేస్తే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని సెంటర్ సిబ్బంది కలెక్టర్ కి తెలపారు. వెంటనే మిల్లర్ ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిసిఎస్ఓ ని ఫోన్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తమ తేమశాతం వచ్చేవరకు కేంద్రంలో ఆరబోసే వాళ్ళు సాయంత్రం కుప్పలు చేసుకుని టార్పాలిన్ కవర్లు కప్పితే అకాల వర్షాలు వచ్చిన ధాన్యం తడవకుండా ఉంటుందని అన్నారు. తేమశాతం వచ్చేవరకు పోలాల వద్ద ఆరబోయడం మంచిదనీ రైతులకు సూచించారు. ఈ రోజు 12 మంది రైతుల ధాన్యం తేమ వచ్చిందని ధాన్యం క్లీనింగ్ చేసాక ఎక్కువ మంది కూలీలను పెట్టుకొని గన్నీలలో నింపి ఈ రోజు రాత్రి వరకు ధాన్యం లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. తేమ శాతం చెక్ చేసి సాయంత్రం వరకు ఆరబోస్తే తేమశాతం వస్తుందని వెంటనే క్లీనింగ్ చెయ్యాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రం లో సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# ఫ్లెక్సీ యజమానులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

– ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్



**సిద్ధిపేట, నవంబర్ 1,(ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసులు చేపడుతున్న చర్యలకు ఫ్లెక్సీ వ్యాపారులు సహకరించాలని ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ పిలుపునిచ్చారు. సిద్ధిపేట పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు భాగంగా ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ ఫ్లెక్సీ, ప్రింటింగ్ షాప్ యజమానులు ,వర్కర్లకు అవగాహన సమావేశంను శనివారం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో ట్రాఫిక్ భద్రత, పట్టణ అందం, ప్రజా రాకపోకల సౌకర్యం వంటి అంశాలపై సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ సుమన్ కుమార్ మాట్లాడుతూ, మెయిన్ రోడ్డులు, చౌరస్తాల వద్ద పెద్ద ఫ్లెక్సీలు పెట్టకూడదని, అవి రాకపోకలకు ఆటంకం కలిగించి ప్రమాదాలకు దారితీసే అవకాశముందని తెలిపారు. పది అడుగులకు మించి ఎత్తైన ఫ్లెక్సీలు పెట్టవద్దని, ప్రభుత్వ స్థలాల్లో అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఉంచరాదని సూచించారు.ఏదైనా కార్యక్రమం కోసం ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే, కార్యక్రమం ముగిసిన వెంటనే వాటిని తొలగించాలన్నారు. ఫ్లెక్సీలు పెట్టేటప్పుడు వాహనదారులు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, అవసరమైతే కేవలం అధికారిక హోర్డింగ్స్‌పైనే ఫ్లెక్సీలు ఉంచాలని సూచించారు. ప్రతి వ్యాపారవేత్త ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ షాపుల వద్ద వాహనాలను క్రమబద్ధంగా నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఫ్లెక్సీ షాప్ యజమానులు, వర్కర్లు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

– పుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ – డీఎంహెచ్ఓ సిహెచ్ ధనరాజ్



**సిద్ధిపేట రూరల్ , నవంబర్ 01, (ప్రజాజ్యోతి):** ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. సిహెచ్. ధనరాజ్ సూచించారు. శనివారం ఆయన పుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వైద్యసేవల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్‌లో పరీక్షల విధానం, ఫార్మసీ గదిలో మందుల నిల్వలు, అత్యవసర మందుల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు. అనంతరం సమీప ఉపకేంద్రాన్ని సందర్శించి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలును పరిశీలించారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలకు సకాలంలో టీకాలు వేస్తున్నారా అనే అంశంపై సిబ్బందిని ప్రశ్నించారు.ఈ సందర్భంగా డా. ధనరాజ్ మాట్లాడుతూ, ప్రతి గర్భిణీ స్త్రీకి టిడి సూదిమందు, పిల్లలకు వయస్సు ఆధారంగా అన్ని టీకాలు తప్పనిసరిగా వేయాలని సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే నిర్వహించడంతో పాటు, వ్యాధుల తీవ్రతను బట్టి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.గర్భిణీ స్త్రీల ఆరోగ్యపరమైన పర్యవేక్షణ, సీజనల్ వ్యాధుల నివారణ, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార నాణ్యతపై సిబ్బంది దృష్టి పెట్టాలని ఆదేశించారు.అత్యవసర వ్యాక్సిన్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, సిబ్బంది సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. వినోద్ బాబ్జి, వైద్య సిబ్బంది కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆరోగ్యమే మహాభాగ్యం

– ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్



**చిన్నకోడూరు , నవంబర్ 1(ప్రజాజ్యోతి ):** పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ సూచించారు. సిద్దిపేట పెద్దకోడూర్ శివారులోని సిఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో, పోలీస్ కమిషనర్ ఎస్.ఎం. విజయ్‌కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, వీక్లీ పరేడ్ సిబ్బందికి ఫిజికల్ ఫిట్నెస్‌కి తోడ్పడుతుందని, విధి నిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని అన్నారు. గంజాయి, డ్రగ్స్, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్‌ల జోలికి వెళ్ళవద్దని హెచ్చరిస్తూ, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ఆరోగ్య పరీక్షలు, వ్యాయామం నిరంతరం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ రవీందర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 2 లక్షలు ఎల్ఓసి అందజేత

– పేదలకు అండగా ఉంటా – ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి



**కొల్చారం ( ప్రజాజ్యోతి ) నవంబర్ 1 :** ఎల్లపుడు పేదలకు అండగా ఉంటానని నర్సాపూర్ శాసనసభ్యులు అన్నారు. గొంతు ఆపరేషన్ కోసం నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స నిమిత్తం ఎల్ ఓసి కావాలని నర్సాపూర్ శాసనసభ్యులు సునీతా లక్ష్మారెడ్డి కలిసి కోరగా భాదితుడు అంసాని పల్లికీ చెందిన దొర రాజా లింగం గౌడ్ గొంతు ఆపరేషన్ కోసం భాదితుని తమ్ముడు దొర ప్రవీణ్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి వెంటనే రెండు లక్షల రూపాయలు మంజూరు చేశారు.శనివారం ఎల్ఓసి రెండు లక్షలు రూపాయలు 200,000 అందించారు. మాజీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, వైస్ ఎంపీపీ మాజీ సంగమేశ్వర్, సొసైటీ వైస్ చైర్మన్ గంగాపురం నర్సా గౌడ్ , టిఆర్ఎస్ యూత్ యువ నాయకులు గడ్డమీద సతీష్ , దొర ప్రవీణ్ కుమార్ గౌడ్ , ఎంపిటిసి మాజీ సంఘమొల్ల నారాయణ, మాజీ ఉప సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు వినోద్ నాయక్,నరేందర్ యాదవ్ నరేందర్ తదితరులు ఉన్నారు.




# డిపిఓని కలిసిన కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం



**సిద్దిపేట రూరల్ , నవంబర్ 01, (ప్రజాజ్యోతి) :** నూతన జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్ ను శుక్రవారం పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం నాయకులు జిల్లా కేంద్రమైన సిద్దిపేట పట్టణంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పులిగారి నవీన్ గౌ డ్ పాటు నర్సింలు, వెంకట్ రాజి రెడ్డి, స్వామి,శాలిక, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు. అధికారిని కలిసిన సందర్భంగా కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు, సేవా నియమావళి, వేతనాలు వంటి అంశాలపై చర్చించారు . జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్ సమస్యలను పరిష్కరించేందుకు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.

# సిద్దిపేట రూరల్ ఎంపిడీవోగా జయరామరాజు



**సిద్దిపేట రూరల్ , నవంబర్ 1,(ప్రజాజ్యోతి) :** సిద్దిపేట రూరల్ మండల అభివృద్ధి అధికారి గా మండల పర్యవేక్షకులు జయరామరాజుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన జైపాల్ నాయక్

**అందోలు, నవంబర్ 01, (ప్రజా జ్యోతి):** పితృవియోగంతో బాధపడుతున్న తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్ల అధ్యక్షులు జైపాల్ నాయక్ శనివారం వారి స్వగృహం హైదరాబాద్ లో పరామర్శించరు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందగా జైపాల్ నాయక్ హరీష్ స్వగృహానికి వెళ్లి తన్నీరు సత్య నారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుదర్శన్, మాజీ ఉప సర్పంచ్ ప్రకాష్ నాయక్, అరుణ్ నాయక్ లు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది

– పర్యటిస్తూ పలకరిస్తూ..! జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో మాజీ ఉపసభపతి పద్మ దేవేందర్ రెడ్డి






**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 1 :** ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీమోసం చేసిందని మాజీ ఉపాసభాపతి ఎం పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజ కవర్గ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా మాజీ ఉపసభాపతి యం. పద్మ దేవేందర్ రెడ్డి, పార్టీ ప్రజా ప్రతినిధులు, శ్రేణులతో కలసి ప్రత్యేక వ్యూహాలతో ప్రచార పర్వాన్ని సాగిస్తున్నారు.ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ.. ఇంటింటికి తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తూ ముందుకు వెళుతున్నారు.శనివారం ఎర్రగడ్డ డివిజన్ లోని సుల్తాన్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక ఐరన్ షాపులో రజక మహిళలతో మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రజక మహిళలు మాట్లాడుతూ... కెసిఆర్ హయాంలో మాకు ఉపాధి కల్పించి రజకులకు ఐరన్ షాపుల ఫ్రీ కరెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడం వలన మళ్ళీ ప్రజలకు కష్టాలు మొదలు అయ్యాయ ని పేర్కొన్నారు.మా షాపులకు ఫ్రీ కరెంటు కట్ చేసి బిల్లు కొడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. మహిళలకు నెలకు 2500 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. అనంతరం పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో చేసిన మోసాలను ప్రజలకు గుర్తు చేస్తూ 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ పాలన గురించి తెలియజేసారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు గాలికి వదిలేసిన హామీలను ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయాంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అంది సంతోషంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ప్రజలకు కష్టాలు నెలకొల్పిందని గుర్తు చేశారు. మహిళలకు నెలకు 2500 ఇస్తామన్నారు, పెన్షన్ పెంచుతామని మోసం చేశారనీ ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజల పొట్ట కొట్టిందని రజక సోదరులకు కెసిఆర్ ప్రభుత్వం ప్రతి ఐరన్ షాప్ కు కరెంటు ఫ్రీగా ఇచ్చామని గుర్తు చేశారు.కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ మాగంటి సునీత గోపినాథ్ ను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ ప్రచారంలో స్థానిక నాయకులతో పటు మెదక్ నాయకులు అహ్మద్,లింగా రెడ్డి, జుబేర్ అహ్మద్,కుమార్ యాదవ్,రాజ్ కుమార్, నరేష్,రంజిత్ ,లడ్డు తదితరులు ఉన్నారు.

# తాండూర్‌లో 10 కోట్ల విలువైన ఎవాక్యూ ఆస్తులకు ఎసరు

- జతకట్టిన రాజకీయ నాయకులు
- మీడియాలో రాకుండా కట్టడి చేసే ఎత్తుగడలు!
- మున్సిపల్ శాఖ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం
- నీది నాది అంటూ పంపకాలపై ఒప్పందాలు



**తాండూరు అక్టోబర్ 1 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో సుమారు రూ 10 కోట్ల విలువైన ఎవాక్యూ ఆస్తులను కాజేసేందుకు కొంతమంది రాజకీయ నాయకులు, పలుకుబడి ఉన్న మరి కొంత మందితో జత కట్టి మీడియాలో ఎలాంటి కథనాలు ప్రచురితం కాకుండా అదే వ్యవస్థనుండి ఓ వ్యక్తిని పెట్టి మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు సమాచారం. ఇంత జరిగిన కూడ ఏమాత్రం పట్టించుకోకపోవడంతో తాండూర్ మున్సిపల్ శాఖ అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో ఆస్తులు నీవి నావి అంటూ పంపకాలపై ఒప్పందాలు కుదుర్చుకుని ఎంతో కొంత డబ్బులు ముట్ట చెప్పే పనిలో పడ్డారు.

రాజకీయ ముసుగులో ఉన్న కొందరు వ్యక్తులు వివాదాలు తలెత్తకుండా ఉండేం దుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ముల్లును ముల్లుతోనే తీయాలన్నట్లు ఏ శాఖను ఆ శాఖతోనే కట్టడి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలోని తాండూరు నడిబొడ్డులో ఉన్న ఒక పురాతన షాపింగ్ దుకాణ సముదాయాలలో వ్యాపారాలు కొనసాగిస్తున్న వారిని లోలోపల ఒబ్బందాలు కుదుర్చుకొని ఖాళీ చేయిం చారు. దీనికి సంబందించి తాండూరు మునిసిపల్ పరిధిలోని వార్డు నెంబర్ 27లో 5-7-75 నుంచి 5-7-79 వరకు ఇంటి నెంబర్లు కేటాయించినట్లు రికార్డుల్లో సైతం ఉన్నాయి. మొత్తం ఐదు ఆస్తులలో కొన్ని దశబ్దాల పాటు వివిధ వ్యాపారాలు కొనసాగిం చారు. అయితే మున్సిపల్ ఆస్తి పన్నుల రిజిస్ట్రార్ పుస్తకంలో పైన తెలిపిన ఇంటి నెంబర్లు ఉన్నాయి.

అలీంఖాన్ అనే వ్యక్తి 2019లో పాకిస్తాన్ లో మృతి చెందినట్లు సమాచారం ఉంది కానీ అట్టి వ్యక్తికి సంబం ధించిన మరణ ధ్రువీకరణ పత్రంను తాండూర్ మున్సి పల్ శాఖ అధికారులు జారీ చేసినట్లు ప్రచారం సాగు తుంది. అలాగే అలీంఖాన్ భార్య జైనాబీ 1994లోనే మృతి చెందారని తెలిసింది. వీరికి సంబంధం లేని వ్యక్తులు చొరబడి అట్టి ఆస్తులను కాజేసే విదంగా ఎత్తుగడలు వేస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. ఇట్టి ఆస్తులపై పలు కథనాలు వచ్చినప్పటికీ మున్సిపల్ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం కానీ కన్నెత్తి చూసిన పాపాన పోలేదనే విమర్శలు ఉన్నాయి.

# భక్తిశ్రద్ధలతో బీరప్ప దేవాలయం ప్రారంభం



- విగ్రహ ప్రతిష్ఠాపన చేసిన ప్రభుత్వ చీఫ్ విఫ్ ఐలయ్య, -తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- కురుమ భవన నిర్మాణానికి కృషి చేస్తా - మాట ఇచ్చాను పూర్తి చేశా
- ఐదు లక్షల విరాళం ప్రకటించిన ఐలయ్య

**తాండూరు నవంబర్ 1 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారు బైపాస్ రోడ్డు మార్గంలో నూతనంగా నిర్మించిన బీరప్ప స్వామి దేవాలయాన్ని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కురువ కులస్తులు మాట ఇస్తే తప్పని తన గెలుపు కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. అప్పట్లో ఇచ్చిన మాట ప్రకారమే బీరప్ప ఆలయానికి 30 గుంటల స్థలంతో పాటు ఆలయ నిర్మాణం కోసం కృషి చేశామని చెప్పారు. అనంతరం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ ఐలయ్య మాట్లాడుతూ కురువ ల ఆరాధ్య దైవమైన బీరప్ప దేవాలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా రూ 5లక్షల విరాళం ఇస్తానని చెప్పారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కురుమ కులస్తుల ధర్మం ఉన్న వైపు ఉన్నారనటానికి చరిత్ర పూటలు చెబుతాయని గుర్తు చేశారు. ఒక్కసారి మాట ఇస్తే ఆ మాట ప్రకారమే ఉంటామని చెప్పారు. మనోహర్ రెడ్డి సహకారంతోనే బీరప్ప దేవాలయం నిర్మాణం పూర్తి చేసారని హర్షం వ్యక్తం చేశారు. ఆలయం నిర్మాణంలో అందరి భాగస్వామ్యం ఉండాలనే ఉద్దేశ్యం తో కురుమల నుంచి విరాళాలు సేకరించారని చెప్పారు. ఈ సమావేశంలో మైపాల్, పూజారి పాండు, రాము, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకుడు పల్లె వెంకటయ్య,నర్సిములు, మల్లప్ప, తదితరులు ఉన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీనే విజయం

శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా





**శేరిలింగంపల్లి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి):** జూబ్లీ హిల్స్ లో జరగనున్న ఉప ఎన్నికల్లో కచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీ నే అని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేసారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం షేక్ పేట్ డివిజన్ షేక్ పేట్ గ్రామం లోని వికేకానంద నగర్ కాలనీలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం లో తెలంగాణ శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్,మెదక్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పద్మా దేవేందర్ రెడ్డి ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్ కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమాతో కలిసి ప్రచారం చేయడం జరిగింది.ప్రచారంలో భాగంగా సాయి బాబా సునీత గోపినాథ్ ని శాలువాతో సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సాయిబాబా మాట్లాడుతూ...ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరు. వాళ్ళు ఇచ్చిన 420 హామీలను ప్రశ్నిస్తూ ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ మంత్రులను సైతం ప్రశ్నిస్తూ వెనక్కి పంపిస్తున్నారు. కచ్చితంగా ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పి తీరుతారు. అడుగడుగునా జనాలు హారతులతో మా అభ్యర్థిని స్వాగతం పలుకుతున్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో తప్పకుండా ఎగురబోయేది బిఆర్ఎస్ జెండా నే అని తెలియజేశారు.

# జాతీయ రహదారిపై సిపిఐఎం నాయకుల బైఠాయింపు

రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని డిమాండ్



**మేడ్చల్, నవంబర్ 1 (ప్రజాజ్యోతి) :** ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం అయినప్పటినుండి మేడ్చల్ జాతీయ రహదారి 44పై భారీగా గుంతలు ఏర్పడడంతో ఎంతోమంది ప్రమాదాలకు గురై మృతి చెందారని సిపిఐఎం పార్టీ మేడ్చల్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ ఆరోపించారు. శనివారం మేడ్చల్ మండలం సిపిఐఎం నాయకులు జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలలో కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. జాతీయ రహదారి విస్తరణ పనుల ఆలస్యంతో రోడ్డుపై అతలాకుతల పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనుల కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణం గానే ఎంతోమంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబ సభ్యులకు తీరని నష్టం మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నపలంగా అధికారులు స్పందించి జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. హైవే విస్తరణ పనుల కాంట్రాక్టర్ పై పోలీసులు సుమోటోగా క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫ్లై ఓవర్ పనులు ప్రారంభమైనప్పటినుండి సుమారు 20 మంది ప్రజలు ప్రమాదాలను మృతి చెందారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఫ్లైఓవర్ విస్తరణ పనులను పూర్తిచేయాలని సిపిఐఎం మేడ్చల్ మండల నాయకులు కోరారు.

# ఉద్దెమర్రిలో భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**శామీర్ పేట్, నవంబర్ 01,(ప్రజాజ్యోతి) :** అత్యంత పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి లోని అతి పురాతనమైన అక్కన్న మాదన్న నిర్మించిన శ్రీ విష్ణు శివాలయం లో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా దేవస్థానం కమిటీ చైర్మన్ ఆడెపు ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు కన్నుల పండువగా జరుపుకున్నారు. ఈ సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పుణ్య దంపతులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో, నిష్టగా, ఉపవాస దీక్షలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని జరుపుకున్నారు. ఈ సత్యనారాయణ స్వామి వ్రతంలో భాగంగా అష్టలక్ష్మీ పూజాది క్రతువులు అశేష భక్తజనం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుణ్య దంపతులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులతో పూజలో పాల్గొన్నారు. కార్తీక మాసం పురస్కరించుకుని సామూహిక కుంకుమార్చన, కలశ స్థాపన, గణపతి పూజ, శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం, నవ విధాభిషేకం, నవగ్రహ పూజలు, అష్టదిక్పాలక పూజలు, పంచలోకపాలన పూజలు, వేధమంత్రోచ్ఛ రణాల మధ్య కన్నుల పండువగా జరిగింది. వేదమూర్తులైన త్రిగుళ్ల వేంకటేశ్వర శర్మ సత్యనారాయణ స్వామి వ్రత కథ ను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలకించారు. అనంతరం జగన్ గూడ కు చెందిన దర్శి మానస వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, భక్తులు గ్రామ పెద్దలు, పుణ్య దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసమే ఉచిత చేప పిల్లల పంపిణీ

- మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ - శామీర్ పేట్ పెద్ద చెరువులో 7లక్షల చేప పిల్లల పెంపకం



**శామీర్ పేట్, నవంబర్ 01,(ప్రజాజ్యోతి) :** మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చేప పిల్లల పెంపకం జరుగుతుందనీ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో షామీర్పేట్ చెరువులో చేప పిల్లలను వదిలే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మత్స్యకారుల జనాభా ఉందని చేపల మీదనే ఆధారపడి ఉన్నారని వీరంతా గ్రామాలలో ఉండి చెరువులను నమ్ముకుని జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మత్స్యశాఖ ఆధ్వర్యంలో వారి సౌకర్యార్థం సైకిల్ మోటార్లు, ఆటోల పంపిణీ,ఐస్ ఫ్యాక్టరీల నిర్మాణం, పాస్పోర్ట్ కొరకు ఉచిత చేప పిల్ల పంపిణీ మొదలు పెట్టారన్నారు. ప్రజలకు ఉపయోగపడే స్కీములను ప్రభుత్వం కొనసాగించిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. సిటీ ఆఫ్ లేక్ గా పేరుపొందిన హైదరాబాద్ నేడు కాలుష్యంతో నిండిపోవడంతో మత్స్యకారుల జీవనాధారంపై దెబ్బ పడుతుందన్నారు. మూసి నీళ్ల వల్ల ఏదులాబాద్ చెరువులో ఎన్నో చేపలు చనిపోయాయని గుర్తు చేశారు. అనంతరం రాష్ట్ర మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మన్నే రాజు మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లాలో 27 సొసైటీలు ఉన్నాయని షామీర్పేట చెరువు ఏడు లక్షల చాప పిల్లలను వేసుకుంటున్నామన్నారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సుకృతి, మత్స్యకారుల సంఘం సొసైటీ వైస్ ప్రెసిడెంట్ మోహనకృష్ణ ,డైరెక్టర్ వెంకట్, పి దేవేందర్ ,రాము, ఎఫ్సీఎస్ షామీర్పేట్ ప్రెసిడెంట్ రాజు, జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీకాంత్ మేడ్చల్ రూరల్ బిజెపి ప్రెసిడెంట్ బుద్ధ శ్రీనివాస్, మండల ప్రెసిడెంట్ కృష్ణ ముదిరాజ్, మాజీ సర్పంచ్ సుదర్శన్, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మల్లికార్జున ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంఘాల రిలే నిరాహార దీక్ష అనుమతి లేక రద్దు

- ముకుంద నాగేశ్వర్‌ను ముందస్తుగా పోలీస్ స్టేషన్ తరలింపు
- త్వరలోనే కార్యచరణ: బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు



**పరిగి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి) :** బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని ధర్న చౌక్ దగ్గర శనివారం నిర్వహించబడే రిలే నిరాహార దీక్ష కార్యక్రమం పోలీసుల అనుమతి ఇవ్వకపోవడంతో పాటు బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు ముకుంద నాగేశ్వర్ ను ముందస్తుగా పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లడం వల్ల కార్యక్రమం రద్దు చేయబడిందని బీసీ సంఘాల జేఏసీ నాయకులు తెలిపారు. బీసీ సంఘాల పోరాటం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని త్వరలో మళ్లీ అన్ని బీసీ కుల సంఘాలు, ఇతర కుల సంఘాలు, ప్రజా సంఘాలను సంప్రదించి రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చే పిలుపుమేరకు కార్యాచరణను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ లో బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు ముకుంద నాగేశ్వర్ ను కలసిన ఉద్యమకారులు అడ్వకేట్ ఆనంద్ గౌడ్, భాస్కర్ తోపాటు గోవింద్ నాయక్ తమ మద్దతు తెలిపారు.

# గుండె పోటుతో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ మృతి







**పరిగి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల పరిషత్ కార్యాలయంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న యం. రవి కాంత్ రెడ్డి గుండె పోటుతో మరణించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం వరకు విధులు నిర్వహించిన యం. రవి కాంత్ రెడ్డి శనివారం ఉదయం గుండె పోటు వలన మరణించినారు. వారి మరణానికి మండల సిబ్బంది.పంచాయతీ కార్యదర్శులు తోపాటు ఉపాధి హామీ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సహ ఉద్యోగి, కలుపుగోలుగా వుండే వ్యక్తి అకాల మరణం కలిచి వేసిందన మండల పరిషత్ సిబ్బంది తెలిపారు.

# ఎవాక్యూ స్థలాన్ని రక్షిస్తాం

- ఆక్రమించుకుంటే కోర్టుకెళ్తాం - మీడియా

సమావేశంలో బిజెపి నాయకులు





**తాండూరు నవంబర్ 1 ప్రజాజ్యోతి :** తాండూరు పట్టణములోని వినాయక చౌక్ వద్ద గల దుకాణ సముదాయాల కు చెందిన స్థలాన్ని కాపాడేందుకు బిజెపి నిరంతరం పోరాడుతుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ గుర్తు చేశారు. శనివారం రోజు బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకుడు భద్రేశ్వర్ లు మాట్లాడుతూ తాండూరు పట్టణంలో గల ఎవాక్యూ ప్రాపర్టీని కాపాడేందుకు జిల్లా కలెక్టర్ తో పాటు కోర్టుకు సైతం వెళతామని చెప్పారు. అట్టి ఆస్తికి సంబంధించిన ఆధారాలు అన్ని మా వద్ద ఉన్నాయని గుర్తు చేశారు. ఎవరు ఎన్ని ఎత్తుగడలు వేసిన సాగనివ్వమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 12 లోపు మిల్లర్లు సీఎంఆర్ రైస్ అందజేయాలి

- జిల్లా ఆదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 01(ప్రజాజ్యోతి) :** రైస్ మిల్లర్ల వద్ద ఉన్న సిఎంఆర్ ను నవంబర్ 12 లోపు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఖరీఫ్ కు సంబంధించిన సీఎంఆర్, బ్యాంకు గ్యారంటీలు, అగ్రిమెంట్లు, తదితర అంశాలపై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్లు అందరూ బ్యాంకు గ్యారంటీ లతో పాటు అగ్రిమెంట్లను అందజేయాలన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్ సీఎంఆర్ ను నవంబర్ 12 లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో ధాన్యం అంచనాలకు అనుగుణంగా మిల్లర్లు సిద్ధంగా ఉండాలని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు సమకూర్చుకోవాలని తెలిపారు. త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బాలేశ్వర్ గుప్త, బాదాం శ్రీనివాస్, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లు, పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు.

# మోమిన్ పేట్ పిఎసిఎస్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మోమిన్ పెట్ నవంబర్1 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పెట్ మండల కేంద్రంలోని పిఏసిఎస్‌లో తెలంగాణ మార్క్ఫెడ్ ద్వార మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ కే నాగార్జున మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మోమిన్ పెట్ పిఏసిఎస్ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినట్లుగా, ఈ సీజన్‌లో మొక్కజొన్న పంటకు జజకనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) క్వింటాల్‌కు రూ. 2400/-జప్రభుత్వం నిర్ణయించింది. అని తెలిపారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం మొక్కజొన్నలను ఎండబెట్టి, శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులు కనీస మద్దతు ధర పొందేందుకు తమ పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఎంఏఓ/ ఏఇఓ ధృవీకరణ పత్రం తీసుకురావాలని సంఘ చైర్మన్ మరియు సెక్రటరీ తెలియజేశారు.పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్‌ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి సీఈఓ శేఖర్ పిఏసిఎస్ డైరెక్టర్స్ సిబ్బంది నాయకులు రైతులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన బషీరాబాద్ మండలం బీసీ సంఘం అధ్యక్షుడు తలారి నరేందర్



**బషీరాబాద్ నవంబర్ 01 ప్రజాజ్యోతి :** భారత రాష్ట్ర సమితి మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ గత నెల అక్టోబర్ 28 (మంగళవారం) తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును శనివారం రోజు వారి నివాసం లో కీర్తిశేషులైన తన్నీరు సత్యనారాయణ రావు ఫోటోకి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బషీరాబాద్ మండలం బీసీ సంఘం అధ్యక్షుడు తలారి నరేందర్. రెడ్డి ఘనపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హోప్ ఫౌండేషన్ సేవలు అమోఘం : సినీ నటి రోహిణి





**శేరిలింగంపల్లి,నవంబర్ 01 (ప్రజాజ్యోతి) :** హోప్ ఫౌండేషన్ సేవలు అమోఘమని సిని నటి రోహిణి తెలిపారు.హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవాలయం నిర్మాణం కోసం రూ 50,000 చెక్ తో పాటు విద్యార్థిని చదువు నిమిత్తం రూ 10 వేల రూపాయలు చెక్ లను నటి రోహిణి చేతులమీదుగా అందచేశారు.ఈ సందర్భంగా రోహిణి మాట్లాడుతూ.. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను ఆమె అభినందించారు.ప్రతి శనివారం వేలాది మందికి భోజనాలు అందచేయడం పట్ల చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ని సినీనటి రోహిణి అభినందించారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యురాలు అపర్ణ తో బాక్సర్ గిరి, సుధాకర్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం పై రైతులకు మెలుకవలు





**శామీర్ పేట్, నవంబర్ 01,(ప్రజాజ్యోతి) :** క్షేత్ర దినోత్సవం లో భాగంగా శనివారం అలియాబాద్ లోని ముద్దం సంజీవ రెడ్డి వ్యవసాయ క్షేత్రం లో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యం లో నాణ్యనమైన విత్తనం రైతన్నకు నేస్తం లో భాగంగా రైతులకి ఇచ్చిన ఎం టి యు 1010 ఫౌండేషన్ విత్తనం తీసుకున్న మండల రైతులకి సొంత విత్తన అభివృద్ధి లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై మెళకువలు తెలియచేసారు. ఇందులో జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ , అసిస్టెంట్ డైరెక్టర్ మేడ్చల్ వెంకట్ రామ్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు సుధీర్,రవి, రైతులు జగన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తునికి భిక్షపతి,సుధాకర్ రెడ్డి,హరి శంకర్ గౌడ్,తునికి రమేష్,బండి రామ్ రెడ్డి,కుంట మల్లేష్ మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ..

జగిత్యాల ప్రతినిధి, నవంబర్1(,ప్రజాజ్యోతి)
జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు,. దీని ప్రకారం పోలీసు



అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశా లునిర్వహించ రాదని అన్నారు .శాంతిభద్రత లకు భంగం కలిగించే విధ ంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి.సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలోన హకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలనిసూచించారు..

## మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, నవంబర్ 01,ప్రజాజ్యోతి
జగిత్యాల రూరల్ మండలం లక్ష్మి పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆద్వర్యం లో



మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ ఏయంసీ చైర్మెన్ లు కొలుగురి దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి మార్క్స్ చైర్మెన్ తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ గంగన్న నాయకులు చెరుకు జాన్ బాల ముకుందం లక్ష్మణ్ మల్లారెడ్డి నారాయణ రెడ్డి సత్తిరెడ్డి చంద్ర రెడ్డి రాజిరెడ్డి రత్నాకర్ రెడ్డి రవి రాజేష్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పవర్ సిస్టమ్ సోలార్ ఎనర్జీ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, నవంబర్ 01,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని ట్రెండ్ షాపింగ్ మాల్ పక్కన జగిత్యాల పట్టణ నాయకులు నాచుపల్లి రెడ్డి గాయత్రి పవర్ సిస్టమ్ సోలార్ ఎనర్జీ షాప్ ను



ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.వారి వెంటా మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్, బాలె శంకర్, వల్లెపు మొగిలి, అరుమూళ్ళ పవన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో స్టాండ్ అడ్డా ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్, నవంబర్ 01,ప్రజాజ్యోతి
జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని లో ఆటో స్టాండ్ అడ్డా ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం అడువాల లక్ష్మణ్ చెట్పల్లి సుధాకర్



తొలిప్రేమ శ్రీనివాస్ చింత సుధీర్ రామగిరి రమేష్ స్వామి ఖలీల్ రాజు ఫజల్ అక్మల్ సలీం సోహెల్ లతీఫ్ ఫజల్ ఇమ్రాన్ శ్రీనివాస్ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్,నవంబర్ 01,ప్రజాజ్యోతి
మహిళ పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆద్వర్యం లోజగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని లో రెండు అంగన్వాడి కేంద్రాలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్,జిల్లా సంక్షేమ అధికారి డా నరేష్




సీడీపీఓ మమత మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం అడువల లక్ష్మణ్ చెట్పల్లి సుధాకర్ దుమాల రాజ్ కుమార్ శ్రీనివాస్ కోరే గంగమల్లు క్యాదసు నవీన్ తొలిప్రేమ శ్రీనివాస్ పోతునుక మహేష్ ఆరుముల్ల పవన్ రామగిరి రమేష్ స్వామి ఖలీల్ రాజు గంగాధర్ అధికారులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మ గౌరవ ర్యాలీకి ఎమ్మార్పీఎస్ నాయకులు.

### చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే శిక్షించాలి.

ధర్మారం,నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్): సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.బి. గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు దళితుల ఆత్మ గౌరవ ర్యాలీకి ధర్మారం మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు హైదరాబాద్ తరలి వెళ్లారు.హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద నుండి డాక్టర్ బాబు బిగ్జీవన్ రామ్ విగ్రహం వరకు పాదయాత్ర చేస్తూ నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు.సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీబీ గవాయిపై దాడి చేసిన వ్యక్తిని శిక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి,ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఇరుగురాల మహేష్, కో కన్వీనర్ నెరువట్ల అభిలాష్,ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మద్దునాల మల్లేశం,ఏఎంసి డైరెక్టర్ కాంపల్లి రాజేశం,చొప్పదండి మల్లేశం,కాంపల్లి పోశయ్య,తాళ్లపల్లి మల్లేశం, చొప్పదండి సతీష్,నేరువట్ల మల్లయ్య,నేరువట్ల రాజయ్య,ఎదుల్ల.ప్రభాకర్ పాల్గొన్నారు.



## తెలంగాణ అబ్బాయి ... లండన్ అమ్మాయి. ..

### ఒక్కటైన ప్రేమ జంట..... హిందూ సాంప్రదాయాలపై ఆసక్తితో తిమ్మాపూర్ లో పెళ్లి సందడి.....

ఎల్లారెడ్డిపేట నవంబర్ 1 (ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బుచ్చ గారి రాజు __ లక్ష్మీ గౌడుల కుమారుడు చైతన్య గౌడ్ గత ఐదు సంవత్సరా లుగా ఉద్యోగరీత్యా లండన్ ప్యారిస్ నగరంలో సాంకేతిక రంగంలో పనిచేస్తున్నాడు, అక్కడ ప్యారిస్ చెందిన యువతి ఈమెయిన్ బెన్ తో పరిచయము ఏర్పడి ఆ పరిచయము ప్రేమగా మారింది. హిందూ సాంప్రదాయాల పట్ల అమ్మాయికి వారి తల్లిదండ్రులకు హసన్ నేద్ర లకు గౌరవం ఉండడంతో ఇరువురు తల్లిదండ్రులు సమ్మతితో శుక్రవారం ఉదయం 11 వేదమంత్రాల సాక్షిగా తిమ్మాపూర్ గ్రామంలో



వారి వివాహం ఘనంగా జరిగింది. ఈరోజు శనివారం రిసెప్షన్ ఏర్పాటు చేసి గౌడ కులస్తులకు విందును ఏర్పాటు చేశారు.గౌడ సంఘం పెద్దలు ,బంధువులు గ్రామస్తులు అంతర్జాతీయ వివాహాన్ని ఆసక్తిగా వీక్షించారు .ప్రేమ సాంప్రదాయాలు కలిసిన ఈ వివాహము ప్రపంచ ఎల్లలు దాటిందని గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.



## తహసిల్దార్ కు వినతిపత్రం

శంకరపట్నం నవంబర్ 1(ప్రజా జ్యోతి )
ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్ట పోయిన రైతులను యుద్ధ ప్రతిపాదిక ఆదుకొని ప్రభుత్వపరంగా వెంటనే నష్టపరిహారం అందించాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగు అనిల్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అన్ని గ్రామంలో అనువైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే నష్టపోయిన రైతుల నుంచి నాణ్యత సాకుతో తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు

## అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### ... తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

మానకొండూర్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి) అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం మానకొండూరు ఐకెపి కేంద్రాలలోనే ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొబ్బరికాయలు కొట్టడం, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప, ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, ఓబీసీ




మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేసి తహసిల్దార్ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కంది రాజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని రైతులు వరి ధాన్యం కోసి 20 రోజులు గడుస్తున్న వడ్లు ఒక్క వరి గింజ కూడా కొనుగోలు చేయలేదని అన్నారు. మంత్రుల నియోజకవర్గాల్లో మాత్రమే నష్టపరిహారం చెల్లించడం కాకుండా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 25వేల రూపాయల నష్ట పరిహారం తక్షణ సహాయాన్ని అందివ్వాలని, తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. రైతులను ఆదుకోకపోతే బిజెపి ఆధ్వర్యంలో రైతుల పక్షాన మరిన్ని ఉద్యమాలు మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణాచారి, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు సిరిసిల్ల చంద్రయ్య, మండల నాయకులు కత్తి ప్రభాకర్ గౌడ్, నందగిరి బలరాం, మీస రమణయ్య, భాషాబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, మాచర్ల కోటేశ్వర్, కొమ్మ అనిల్ యాదవ్, పిన్నింటి రాజేందర్ రెడ్డి, నగునూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

చొప్పదండి, నవంబర్1(ప్రజా జ్యోతి):
చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, సంఘ అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విండో అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో అమ్ముకుని ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ సత్తు నరసయ్య, మాజీ ఎంపీటీసీ కోటెష్,



నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.




## అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుని గా అంజి యాదవ్

కరీంనగర్ టౌన్, నవంబర్ 1 (ప్రజాజ్యోతి)
అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా తమ్మన వేణి అంజి యాదవ్ నియామకమ య్యారు.ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సేవా కార్యక్రమాలు మరింతముందుకుతీ సుకెళ్తామన్నారు.మొట్టమొదటి రాష్ట్ర అధ్యక్షుని గా కరీంనగర్ జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ , శరత్ చంద్ర నాయుడు , సందీప్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

## ఎలక్ట్రానిక్ స్కూటీని ఢీకొన్న బస్సు

### - యువతి పరిస్థితి విషమం

మల్యాల,నవంబర్ 01, ప్రజా జ్యోతి:
ఎలక్ట్రానిక్ స్కూటీనీ బస్సు ఢీకొన్న ఘటన మల్యాల శివారులో శనివారం చోటుచేసుకుంది. తాటిపల్లి గ్రామానికి చెందిన పంబాల శృతి(22) తండ్రి సురేష్ మల్యాల వైపు స్కూటీపై వెళ్తుండగా మొండికుంట ఒర్రె బ్రిడ్జి వద్ద






మూలమలుపులో ఎదురుగా వస్తున్న జగిత్యాల పెగడపల్లి ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ఘటనలో స్కూటీ పై ప్రయాణిస్తున్న పంబాల శృతి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శృతి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలుపగా కరీంనగర్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఈ ప్రమాదానికి కారణం మూలమలుపుపై రహదారికి ఇరువు ప్రక్కల వేపుగా పెరిగిన పిచ్చి మొక్కల వల్ల ముందుకు వచ్చేవరకు వాహనాలు కనబడకపోవడంతో తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు తెలిపారు.

## యాక్టివిటీ రిపోర్ట్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, నవంబర్ 01,ప్రజాజ్యోతి
జగిత్యాల ఐఎంఏ భవన్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల ఆద్వర్యంలో జగిత్యాల ఐఎంఏ ఆల్ రౌండ్ బెస్ట్ బ్రాంచ్ అవార్డ్ యాక్టివిటీ



రిపోర్ట్ ఆఫ్ 2024– 25 ఎంపికైన సందర్భంగా యాక్టివిటీ రిపోర్ట్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ద్వారకనాథ్ రెడ్డి,సెంటర్ కమిటీ మెంబెర్ డా.అశోక్.ఈ కార్యక్రమంలో డా.గురువారెడ్డి ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా.హేమంత్,సెక్రటరీ డా.శ్రీనివాస్ రెడ్డి,ఫైనాన్స్ సెక్రటరీ డా.సుధీర్ కుమార్ జగిత్యాల ఐఎంఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఆత్మగౌరవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నేతలు

జగిత్యాల టౌన్,నవంబర్01, ప్రజాజ్యోతి
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి జగిత్యాల జిల్లా నుండి



ఎమ్మార్పీఎస్ నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఎమ్మెస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకినపల్లి సతీష్,ఉపాధ్యక్షులు బొల్లి అనిల్, జగిత్యాల జిల్లా నాయకులు నక్క సతీష్ నియోజకవర్గ ఇంచార్జి బిల్లరపు దివాకర్ ,దయ్యాల హనుమంతు,చెవులమద్ది రమేష్, చెన్న కుమార స్వామి,ముప్పరపు రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకులను శాలువాలతో సన్మానించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మారం,నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్):
ధర్మారం మండలం నూతనంగా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ఇరుగురాల మహేష్,కో కన్వీనర్ నెరువట్ల అభిలాష్ బాధ్యతలు చేపట్టారు.శనివారం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బోల్లి.స్వామి ఆధ్వర్యంలో



హైదరాబాద్ లోని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ,వికలాంగుల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను హైదరాబాద్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ వారికి శుభాకాంక్షలు తెలియజేసి,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ధర్మారం ఏఎంసి డైరెక్టర్ కాంపల్లి రాజేశం,ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మద్దునాల మల్లేశం,చొప్పదండి మల్లేశం,కాంపల్లి పోశయ్య,తాళ్లపల్లి మల్లేశం, చొప్పదండి సతీష్,నేరువట్ల మల్లయ్య,నేరువట్ల రాజయ్య,ఎదుల్ల.ప్రభాకర్ పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ సేవలు అభినందనీయం

చొప్పదండి, నవంబర్ 1 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీకాళహస్తి చేసిన సేవలు అభినం దనీయమని స్కూల్ కమిటీ చైర్మన్ బూత్కూర్ శంకర్ అన్నారు. శనివారం ప్రిన్సిపల్ శ్రీకాళహస్తి పదవీ విరమణ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేష జీవితం ఆయురారోగ్యాలతో




సంతోషంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## మానవత్వం చాటుకున్న బండి రమేష్

- పాడేమోసి పలువురికి ఆదర్శంగా నిలిచిన సిపిఎం రాష్ట్ర నాయకులు బండి రమేష్.
- కుల మతాలకతీతంగా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి
- బండి రమేష్ ను అభినందించిన గ్రామస్తులు

ముదిగొండ నవంబర్ 01(ప్రజా జ్యోతి)
ముదిగొండ మండలం చిరుమర్రి ఎస్సీ కాలనీకి చెందిన దళిత నిరుపేద కుటుంబానికి చెందిన ఎవరూ లేని కడు పేదవాడు పాతకోటి పుల్లయ్య (65).అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందారు. మృతులు పుల్లయ్య



కుటుంబ సభ్యులు ఎవరు లేరు. తల్లిదండ్రులు,అన్నదమ్ములు అక్కచెల్లెళ్లు ఎవరూ లేకపోవడంతో దహన సంస్కరణలు చేయటానికి సిపిఎం చిరుమర్రి గ్రామశాఖ, బంధుమిత్రుల,ఆర్థిక సహాయంతో పుల్లయ్య దహన సంస్కరణలు నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు,పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ తోపాటు,సిపిఎం మండల నాయకులు కోలేటి ఉపేందర్ మృతుడు పుల్లయ్య పాడేమోసి మానవత్వాన్ని చాటుకున్నారు.మృతుడు పుల్లయ్యకు మరదలు కూతురు ఉమ తలకొరివి పెట్టింది.బంధాలు, బంధుత్వాలు, దూరమవుతున్న,ఈరోజుల్లో మనుషులంతా ఒకటేనని, సమానత్వ చాటుతూ, దాతృత్వము,ఔదార్యం చూపుతూ నిండు మనసుతో పుల్లయ్య పాడేమోసిన బండి రమేష్ ను గ్రామస్తులు అభినందించారు.ఈవిషయం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.బండి రమేష్ పుల్లయ్య పాడే మోసిన విషయంపై హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## బస్సు ప్రమాద బాధితుడికి తుమ్మల యుగంధర్ పరామర్శ

సత్తుపల్లి నవంబర్01(ప్రజా జ్యోతి)
ఇటీవల కర్నూల్ లో జరిగిన కావేరి ట్రావెల్స్ బస్సు దగ్ధమైన సంఘటనలో మృత్యుంజయుడుగా తిరిగి వచ్చిన,మన్నేపల్లి సత్యనారాయణ కు కాలికి గాయమై సత్తుపల్లి తిరిగి వచ్చినారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ సత్యనారాయణ స్వగృహానికి వెళ్లి కాలికి గాయమైన వ్యక్తిని పరామర్శించారు. ప్రమాదం జరిగిన విషయంపై తెలుసుకొని బాధపడ్డారు. కాలికి గాయం కావడంతో రెస్ట్ తీసుకోవాలని కోరారు. ఆయన వెంట నాయుడు వెంకటేశ్వర రావు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి నవంబర్01(ప్రజా జ్యోతి)
పట్టణంలోని రాజీవ్ కాలనీలో గల అది మూలం మణికంఠ,శాంతి వారి ఇందిరమ్మ ఇల్లు ఇటీవల మంజూరై,నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా, శనివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆమెను పసుపు,కుంకుమ తో ఒక ఆడబిడ్డలా భావించి నూతన గృహ ప్రవేశాన్ని



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తక్కువకాలంలోనే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపించి, గృహప్రవేశం చేయటం ఆనందకరమని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ హయాంలోని ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందుతారని, మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వము అని నిరూపించారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీరందరూ కలిసి రాష్ట్రాన్ని ప్రజాపాలనలో అభివృద్ధి సంక్షేమాలతో ముందుకు నడిపిస్తున్నందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారి సంతోషాలలో పాలుపంచుకున్నారు. ఆమె వెంట తోట సుజలా రాణి కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యం పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
శుక్రవారం ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, దేశభక్తి, సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత





దినోత్సవ పరుగు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు.ముందుగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరుగు కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు.లాకారం ట్యాంక్ బండ్ నుండి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ స్పోర్ట్స్ గ్రౌండ్ వరకు పరుగు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సర్దార్ పటేల్ సేవలు, దేశాన్ని ఏక్త బంధంతో కట్టిపడేసిన ఆయన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణ అని మనమందరం ఐక్యతతో,స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశ అభివృద్ధి మరింత సాధిస్తుందని అన్నారు.యువత, ప్రజలు,వాకార్స్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి, సమైక్యతా భావం ప్రతి ఒక్కరికి చేరేలా తమ వంతు సహకారం అందించాలి అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు,రామానుజం, కుమారస్వామి విజయబాబు, ఏసీపీలు రమణమూర్తి, సుశీల్ సింగ్,నర్సయ్య, డాక్టర్ ప్రదీప్ కుమార్, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## హలో దళితుడా చలో హైదరాబాద్ నిరసన కార్యక్రమం

మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు హైదరాబాద్ బయలుదేరిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు

జై భీమ్ నినాదాలతో బయలుదేరిన ముత్తారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ

ముదిగొండ నవంబర్ 01( ప్రజా జ్యోతి )
సిజే సుప్రీం కోర్ట్ జడ్జి గవాయి పై దాడి జరిగిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రతి చర్యగా తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాదులోని నిరసన కార్యక్రమం పిలుపు నివ్వడం జరిగింది. ఈ పిలుపును స్వాగతిస్తూ ముదిగొండ మండలం ముత్తారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కుక్కలు గోపి ఆధ్వర్యంలో మొదటిగా బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ నినాదాలతో మందకృష్ణ మాదిగ ఆశయాలను కొనసాగిస్తామంటూ నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు హైదరాబాదుకు బయలుదేరారు. కుక్కల గోపి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమానికి యువత బయలుదేరటం ఎంతో సంతోషాన్నిచ్చిందని భవిష్యత్తులో ఇలాంటి దాడులు దళిత జాతి పై జరగకుండా ఉండేందుకు ప్రతి చర్యగా ఈ నిరసన కార్యక్రమం తల పెట్టినందుకు మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిరసనతో దళితులపై దాడులు జరగకుండా ఉంటాయని యావత్తు భారతదేశం హైదరాబాద్ వైపు చూసే విధంగా మందకృష్ణ మాదిగ ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు నారపొంగు శ్రీను, నార పొంగు కిరణ్,నారా పొంగు నాగరాజు, కాల పొంగు శ్రీను, నాదెండ్ల అశోక్, కుక్కల రవి, బొడ్డు రవి,నారా పొంగు ఉపేందర్, లంజపల్లి గోపి, నార పొంగు చంటి, కుక్కల అనిల్ లంజపల్లి వెంకన్న, కాలెపొంగు దేవయ్య, చుంచు సైదారావు, రాయబారపు బాబు, లంజపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





## నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ఇన్స్టాలేషన్ వేడుక

సత్తుపల్లి నవంబర్01(ప్రజా జ్యోతి)
పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు లో గల నారాయణ పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన క్యాబినెట్ హాజరై, విద్యార్థులను స్ఫూర్తివహించేలా ప్రసంగించారు. ఆయన నాయకత్వంలో నైతిక విలువల ప్రాధాన్యతను వివరించారు. ప్రత్యేక అతిథిగా ఆర్ ఎస్ టి లక్పతి పాల్గొని శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థి ప్రతినిధులు నీతి నిజాయితీ తో ముందడుగు వేయాలని, వారికి శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థి ప్రతినిధులతో ప్రమాణం చేయించారు.







ఇన్స్టాలేషన్ కార్యక్రమం శనివారం ఉత్సాహభరితంగా ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమం వలన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతా నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో విద్యార్థి నేతలకు అధికారికంగా పదవులు అప్పగించబడ్డాయి.ఈ వేడుకకు ప్రధాన అతిథిగా ఏజీఎం రాంకీ విద్యార్థులను ధైర్యంగా ముందడుగు వేసి బాధ్యతల్ని నిబద్ధతతో నిర్వహించాలని ఉద్దేశపూర్వకంగా ప్రేరేపించారు. అనంతరం హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డెప్యూటీ హెడ్స్, జూనియర్ హెడ్స్, క్లబ్ కెప్టెన్స్ మరియు హౌస్ ఇన్‌చార్జీలకు బ్యాడ్జ్‌లతో అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి కుమార్, కోఆర్డినేటర్ ప్రవీణ్ ,వినోదలక్ష్మీ, నీలిమ,అకాడమిక్ డీన్ రవీంద్ర,వైస్ ప్రిన్సిపాల్స్ రమ్య ,అనూష, సాఫ్ట్స్కిల్ ట్రైనర్ యశ్వంత్, అకౌంట్ ఆఫీసర్ జగదీష్, పి ఈ టి గోపిరాజు,బోధనా సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాలను నిరసిస్తూవిద్యార్థుల భిక్షాటన

-పేద విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

భద్రాచలం టౌన్, నవంబర్ 1(ప్రజాజ్యోతి): ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణం లో రాష్ట్ర ప్రభుత్వా




విధానాలను నిరసిస్తూ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశారు . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ మాటాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి కాలేజీలలో 8 వేల కోట్లకు పైగా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులను కాలేజీ యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కనీసం విద్యార్థుల సమస్యలపై స్పందించే అవకాశం లేదా? ఇలాంటి పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నాం అని అన్నారు. మా ఫీజులు మాకు చెల్లించండి అని విద్యార్థులు 31వ తారీకు బంద్ నిర్వహించగా విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరించటం దుర్మార్గపు చర్య అని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు.
విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు అని, తక్షణమే స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి పెండింగ్ ఫీజు స్కాలర్షిప్స్ రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఫీజులను డిమాండ్ చేస్తూ వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం చందు వర్ధన్, భరత్,సాయికుమార్ ,రమ్య ,స్వాతి, సుమ, కావ్య శ్రీ, మేఘన, తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ బాధిత రైతులను ప్రభుత్వం ఆదు కోవాలి

- బిజెపి మండల అధ్యక్షుడు శంభు నాయక్

టేకులపల్లి,నవంబర్01,ప్రజాజ్యోతి
:
మండలంలో అకాల మొంథా తుఫాన్ కారణంగా వరి, తుఫాన్ తీవ్రత వల్ల పంట నేలాకోరగడంతో వరి రైతులు, పత్తి పంట మండలంలో నష్ట పోయిన రైతుల పంటలను బీజేపీ పార్టీ మండల నాయకులు సందర్శించారు. మండలంలోని పాత తడికల పూడి గ్రామానికి చెందిన కొట్టెం బాబు 3 ఎకరాల వరి పొలం, టేకులపల్లి మండలానికి రైతుకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని బిజెపి పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ టేకులపల్లి మండల కన్వీనర్ భూక్యా రవి రాథోడ్, మండల బీజేపీ సీనియర్ నాయకులు





రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని వెంటనే ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తేజవాత్ శంభు నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు తేజవత్ శంభు నాయక్, బీజేపీ పార్టీ మండల నాయకులు ఆధ్వర్యంలో ఎంపీడీఓ,ఎమ్మార్వో, ఏఓకు వినతి పత్రం అందజేశారు. టేకులపల్లి చెందిన ఏపూరి సీతయ్య రైతు 12 ఎకరాల వరి పొల్లం తుఫాను ప్రభావంలా నేలకొరిగి తీవ్ర నష్టాన్ని కలిగించింది. బిజెపి టేకులపల్లి మండల నాయకులు పంటను సందర్శించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వెంటనే సర్వే జరిపి వారికి నష్టపరిహారం ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. టేకులపల్లి మండల పరిధిలో ఉన్న పంటలలో నష్టపోయిన ప్రతి దారావత్ ద్రావసింగ్,మండల సీనియర్ నాయకులు బోడ పుణ్య నాయక్, మహిళా మోర్చా మండల ఉపాధ్యక్షు రాలు బోడ గంగ,మండల ప్రధాన కార్యదర్శి దారావత్ సురేష్ నాయక్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు భూక్యా రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల గౌరవ వేతనం ఇవ్వాలని డిప్యూటీ కలెక్టర్ వినతిపత్రం అందజేత

టేకులపల్లి,నవంబర్01,ప్రజాజ్యోతి:
లైసెన్సుడ్ సర్వేయర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని డిప్యూటీ కలెక్టర్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లైసెన్సుడు సర్వేర్లు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రమకు తగ్గ ఫలితం కావాలని,చదువుకున్న చదువుకి రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థులందరికీ సంఘంలో గౌరవం ఉండేలా ఒక మంచి గౌరవ వేతన ఇవ్వాలని వారన్నారు. ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ బడుగు బలహీన వర్గాలకు,భూముల విషయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా సరైన పక్కాగా పూర్తిచేసి ఎల తరబడిగా తీరని గట్ల పంచాయతీలు భూముల పంచాయతీలు మా ద్వారా సద్దుమణి ఎలా ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లైసెన్సుడ్ సర్వేర్లు భూక్యా నాగేశ్వరరావు, జాటోత్ రవి, రవి, అక్రమ్, హతిరం పాల్గొన్నారు.




## అంబేద్కర్ నగర్ లో ఇందిరా మహిళా శక్తి సదస్సు.

స్వయం సహాయక సంఘాల మహిళలకు నగదు రహిత లావాదేవీలపై శిక్షణ.

సత్తుపల్లి నవంబర్01(ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం శనివారం ఏర్పాటు చేశారు.దీనిలో భాగంగా స్వయం సహాయ సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న



మహిళలు తమ నెలవారి వాయిదాలు దళారుల చేతికి చిక్కకుండా నగదు రహిత లావాదేవీలు జరిపే విధంగ అవగాహన తరగతులు ఏర్పాటు చేశారు.బ్యాంకు లావాదేవీలపై స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యవహరించవలసిన తీరును,ఫోన్ పే యాప్ ద్వారా నగదు చెల్లింపు విషయాలపై షేక్.రహీమ(సి.ఆర్.పి) చిత్రపటాలు చూపిస్తూ వైకుంఠపాళి ఆటతో వివరించారు.ఈ సందర్భంగా రామారావు(సి.సి) మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల ద్వారా రుణాలు పొందిన మహిళలు ధనాన్ని వృధా చేయకుండా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని మహిళ తన కుటుంబ పోషణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. సి.సి రామారావు తన విధి నిర్వహణ ప్రాంతంలోని ప్రతి మహిళ ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాగా.జమలమ్మ (వి.వో.ఏ),పాలకుర్తి.రాణి (సి.ఎస్.పి) అధిక సంఖ్యలో స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.

## 2016 దివ్యాంగుల చట్టం పోస్టర్ ఆవిష్కరించిన ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్

భద్రాచలం టౌన్, నవంబర్ 1,(ప్రజాజ్యోతి):
శనివారం భద్రాచలం కోర్టు ప్రాంగణం నందు భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఊటుకూరి సాయిరాం ఆధ్వర్యంలో దివ్యాంగుల చట్టం 2016 చట్టాలపై భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ మాట్లాడుతూ



2016 దివ్యాంగులు చట్టంలో దివ్యాంగులకు అనేక రకాల చట్టాలు పొందుపరచడం జరిగిందని,సమాజంలో స్వయం ఉపాధి ద్వారా సొంత కాళ్ళ మీద నిలబడి వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదుగుతున్న దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించే విధంగా కృషి చేయాలని తెలిపారు.2016 దివ్యాంగుల చట్టం 92/A ప్రకారం దివ్యాంగులను కించపరిచిన అవయవలోపాలతో కించపరిచిన దివ్యాంగులను గాయపరిచిన దివ్యాంగుల పరికరాలు ధ్వంసం చేసిన దివ్యాంగులపై పెత్తనం చేసిన దివ్యాంగులను లైంగికంగా వాడుకున్న రెండేళ్ల నుండి ఐదు సంవత్సరాల జైలు శిక్ష 5 లక్షల వరకు జరిమానా విధించబడునని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సెక్రటరీ అన్నం సత్తిబాబు,సామాజిక ఉద్యమకారుడు ఎమ్మార్పీఎస్ మాజీ నాయకుడు అలవాల రాజా పెరియర్ ఆటో జేఏసీ అధ్యక్షుడు మర్మం శంకర్ బ్లైండ్ జిల్లా అధ్యక్షుడు మిట్టపెల్లి నరేంద్ర,పుప్పాల రమేష్,లక్ష్మయ్య,నానిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి బంధువు వనమా

ఘనంగా వనమా పుట్టినరోజు వేడుక

అభిమానులు, కార్యకర్తల నడుమ కేక్ కటింగ్

కొత్తగూడెం, నవంబర్ 1(ప్రజాజ్యోతి) :మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం పాత పాల్వంచలోని వనమా ఇల్లు పండుగ వాతావరణం తలపించింది. వారి కుమారులు వనమా రాఘవ, వనమా రామకృష్ణ, అభిమానులు,కార్యకర్తలు, జనాల నడుమ వనమా భారీ కేకులను కట్ చేశారు. అనంతరం అనేకమంది పూల బొకేలు, శాలువాలతో వనమా దంపతులను సన్మానించి, వనమా ఫోటో ఫ్రేమ్స్ మెమెంటోగా అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అందరి బంధువుల వనమా ఉంటారని, ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నా అనే ధైర్యాన్ని ఇచ్చి, వెన్నంటే ఉంటారన్నారు.వారి 47 ఏళ్ల రాజకీయ చరిత్రలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని, పలు పదవులను వనమా చేపట్టారని తెలిపారు. బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు కొత్తగూడెం నియోజకవర్గంలో వనమాపై తమ అభిమానాన్ని చాటుకుంటూ భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కొంతమంది బస్టాండ్, రైల్వే స్టేషన్ లోని యాచకులకు ఆహారాన్ని అందించారు. కార్యకర్తలు అభిమానులు పలు మండలాలలో, కొత్తగూడెం పట్టణంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముత్యాల సుబ్బారావు, కాంపెల్లి కనకేష్, అన్వర్ పాషా, బట్టు మంజుల, గౌతమ్, బత్తుల మధు,నవతన్, దుర్గేష్, బండారి రుక్మేందర్, కొట్టి వెంకటేశ్వర్లు, దామోదర్ , కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



## సాగర్ లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**నాగార్జునసాగర్ నవంబర్ 1(ప్రజా జ్యోతి)**
నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో శనివారం సామూహిక




సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రాధాకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.కార్తీక మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కార్తీక జ్యోతులతో అలంకరించారు.దేవాలయంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతాలకు సాగర్ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు.

## సన్నిధానంలో మాలదారులకు అన్నదానం ప్రారంభం

**కోదాడ టౌన్, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):**
కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్నగర్ రోడ్ లో గల గాలి రమేష్ నాయుడు స్థలంలోని అయ్యప్ప సన్నిధానంలో మాలదారులకు




శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ,న్యాయవాది గాలి శ్రీనివాసు నాయుడు ప్రారంభించారు .ఈ అన్నదాన కార్యక్రమం సర్వ మాలదారులకు నేటి నుండి జనవరి 10 వరకు 70 రోజులపాటు నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి రోజు అన్నదాన కార్యక్రమానికి దాతలుగా తిరుమల స్టీల్ సిండికేట్ ప్రొప రైటర్ శంకర శెట్టి కోటేశ్వరరావు, హోల్సేల్ వ్యాపారి ఓరుగంటి రాంప్రసాద్ వ్యవహరించారు . ఈ అన్న దాన కార్యక్రమంలో 1000 మంది మాల దారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంసింగ్, రంగా గురుస్వామి అయ్యప్ప మాలదారులు భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల సోయిలేని వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని



దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

# భారత ప్రజాతంత్ర యువజన సమైక్య(డి.వై.ఎఫ్.ఐ) 46 ఆవి ర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించిన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానంద్

**సిర్పూర్ (టి) నవంబర్ 01, ప్రజా జ్యోతి న్యూస్:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ వేడుకలను పురస్క రించుకొని పతాక ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ! డివైఎఫ్ఐ దినోత్సవ ఆవిర్భావ వేడుకలను నిర్వహించడం సంతో షకరంగాఉందని అన్నారు.భారత దేశం ఏర్పడి సంవత్సరాలు గడి చిన దేశ దుర్మార్గ పాలకుల దేశా న్ని నాశనం చేస్తున్నారని అన్నా రు. 5జి సాంకేతిక, ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్(%ూ×%) చంద్రుడిపై మనిషి కాలు మోపుతున్న కాలంలో కూడా బీజేపీ ప్రజలను మూఢ నమ్మకాల ఊబిలోకి నెడుతోందని, దేశ ప్రజలు బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ దళిత, గిరిజిన, బహుజన వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని, వాస్తవాలని దాచి ప్రజలను కులం మతం మత్తులో ముంచే ప్రయత్నం చేస్తున్న బీజేపీ ఆర్.ఎస్.ఎస్ విధానాలని ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.అదేవిధంగా భగత్ సింగ్ ఆశయాలతో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి.వై.ఎఫ్.ఐ) ఏర్పడి నేటికి 46 సంవత్సరాలు గడుస్తున్నదని, ఎందరో అమరుల త్యాగమే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య పతాకమే నిలువెత్తు గర్వంగా ఎగురుతున్నదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు.అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయి తప్ప ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించడం లో విఫలం అయ్యాయని దుయ్య బట్టారు. అలాగే బీజేపీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఆ విషయమే మర్చిపోయిందని ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేస్తానని చెయ్యడం లేదన్నారు. ఇలాంటి పాలకులు ప్రజలను మోసం చేసి, అభివృద్ధి లేని చోట మసిపూసి మారేడుకాయ లాగ అభివృద్ధిని చూపించే ప్రభుత్వ ప్రయత్నాన్ని ప్రజలు నిశ్శబ్దంగా గమనిస్తున్నా రని అన్నారు.ఈ బూర్జువా రాజ కీయ పార్టీలు ఎన్నికల సమయం లో తప్ప మరో సందర్భంలో ప్రజ లను గుర్తించరని, కనుక ఇలాంటి వాళ్ళకి ఎన్నికల సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నా రు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరి సతీష్, చాపిడి పురుషోత్తం, దుర్గం నిఖిల్, జిల్లా కమిటీ సభ్యులు చల్లూరి వంశీ, చాపిలే శివ,నాయకులు లచ్చు, చిన్ను, లక్ష్మణ్, కృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 31 రోజులుగా షట్ డౌన్‌లోనే..!?

మొదటిపేజీ తరువాయి..




డయాన్ స్వాంక్ అన్నారు. 1981 నుంచి అమెరికా ప్రభుత్వం 15 సార్లు మూతబడింది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న 2018-19 మధ్య 35 రోజుల పాటు మూతబడింది. దేశ చరిత్రలో అది సుదీర్ఘ షట్‌డౌన్‌గా నిలిచింది. ప్రస్తుత షట్‌డౌన్ జాబ్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

మొదటిపేజీ తరువాయి..



ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది.శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశాం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించానని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు. ొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరం. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మృతులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## ఆపరేషన్ సిందూర్ 2.0 కు సిద్దంగా ఉన్నాం

మొదటిపేజీ తరువాయి..

రౌండ్‌కు తాము రెడీగా ఉన్నామని అన్నారు. ఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయి. త్రివిధ దళాధిపతులు సాయుధ దళాలను ముందుండి నడిపిస్తే మమల్ని ఎవరూ ఎదుర్కోలేరని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా జిల్లాలోని సైనిక్ స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు ఎప్పుడో భారత్ తప్ప ఇతరులెవరూ నిర్ణయించలేరని కూడా తేల్చి చెప్పారు. పాక్ తగిన గుణపాఠం నేర్చుకుందని తాము భావించినప్పడే ఆపరేషన్ సిందూర్ ముగుస్తుందని అన్నారు.సైన్యానికి నేతృత్వం వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, నావికాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ త్రిపాఠీ ఇద్దరూ 1970ల్లో కలిసి చదువుకున్నారు. అప్పట్లో రేవా సైనిక్ స్కూల్లో క్లాస్ 5ఏ తరగతిలో క్లాస్ మేట్స్‌గా ఉన్నారు. ఆ తరువాత ఇద్దరు అంచెలంచెలుగా ఎదుగుతూ సాయుధ దళాల అధిపతులయ్యారు.భారత్‌తో యుద్ధం జరిగే అవకాశం ఉందని ఇటీవల పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈసారి యుద్ధంలో తాము గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కూడా అన్నారు. ఈ నేపథ్యంలో భారత ఆర్మీ ఛీఫ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడికి ప్రతీకారంలో భారత్ మే 6,7 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేసి పాక్ పాలక వర్గానికి, అక్కడి ఉగ్రమూకలకు వెన్నులో వణుకు పుట్టించింది.

## కిషన్ రెడ్డికి క్రికెట్ అంటే తెలుసా

మొదటిపేజీ తరువాయి..

మంత్రి మాట్లాడుతూ.. తనపై వచ్చిన ఆరోపణలపై కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇది ఎవరైనా తెలుసుకోవాలన్నరు. విమర్శలు చేయడం కాదు..నిజాలు కూడా తెలుసుకోవాలన్నారు. దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన తాను దేశ ద్రోహినా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసమే బీజేపీ తనను గ్గెట్ చేసిందని ఆరోపించారు. మంత్రిగా జూబ్లీహిల్స్‌లో అడుగుపెట్టిన తనను ప్రజలు ఆదరించారని.. ఇందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. విమర్శించిన వాళ్ళకి సమాధానం చెప్పదల్చుకోలేదని మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. కాగా.. అజారుద్దీన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అజారుద్దీన్ దేశ ద్రోహానికి పాల్పడ్డారని, భారత్‌కు చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఆయనపై అనేక కేసులు ఉన్నాయని.. అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అవమాన కరమన్నారు. అజారుద్దీన్ దేశ గౌరవానికి భంగం కలిగించారంటూ కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

మొదటిపేజీ తరువాయి..

హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులెట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967